# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 125 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 8, వెల రూ. 5, శనివారం - 17 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేయుటకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## హైదరాబాద్‌కు హై అలర్ట్..



హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో సాయంత్రం నుంచి వర్షాలు దంచికొడుతున్నాయి. నగరవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ

హైదరాబాద్: రుతుపవనాలు ప్రభావంతో భాగ్యనగరంలో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. నగరం పశ్చిమం వైపున ఉన్న గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, లింగంపల్లి,

## తెలుగు రాష్ట్రాల మధ్య 8 ప్రత్యేక రైళ్లు



తెలుగు రాష్ట్రాల మధ్య ఎనిమిది ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు శుక్రవారం ప్రకటించింది. వారాంతంలో వరుస సెలవుల నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం

అమరావతి : ఈ వారాంతంలో వరుస సెలవుల నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తెలుగు రాష్ట్రాల మధ్య ఎనిమిది ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు

## డీ 3 ప్రయోగం విజయవంతం

- ఇస్రో చేపట్టిన మరో ప్రయోగం విజయవంతమైంది.
- షార్‌లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి ఈ వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది.
- దాదాపు 6 నెలల తర్వాత ఇస్రో చేపడుతున్న రాకెట్ ప్రయోగమిది.



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో చేపట్టిన మరో ప్రయోగం విజయవంతమైంది.

# తెలంగాణలో పదవుల పందేరానికి మరోసారి బ్రేక్ పడిందా?

సీఎం రేవంత్‌రెడ్డి తాజా పర్యటన తర్వాతైనా పరిస్థితిలో మార్పురాలేదా?

తాజాగా ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి ఈ సారి ఎలాగైనా అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ తేవాలని




వివరాలు 2లో..

# ఢిల్లీ చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబు..




వివరాలు 2లో..

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండ్రోజుల పర్యటనలో భాగంగా ఇవాళ (శుక్రవారం) సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీ విమా నాశ్రయంలో చంద్రబాబుకు టీడీపీ ఎంపీలు ఘన స్వాగతం పలికారు. పూసపాటి విజయరామ గజపతి రాజు(పీవీజీ రాజు) జీవిత చరిత్ర ఇంగ్లీష్ వెర్షన్ పుస్తకాన్ని చంద్రబాబుకు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు బహూకరించి స్వాగతం పలికారు. అనంతరం సీఎం కారులో కేంద్ర పెద్దలను కలిసేందుకు బయలుదేరారు.

- ఢిల్లీ విమానాశ్రయంలో చంద్రబాబుకు టీడీపీ ఎంపీలు ఘనస్వాగతం పలికారు.
- ఇవాళ రాత్రి కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో బాబు సమావేశం కానున్నారు.
- పోలవరం సహా పలు ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం ఇచ్చే నిధుల గురించి చర్చించనున్నారు.
- ఈనెల 17న సాయంత్రం 4:30గంటలకు ప్రధాని మోదీతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు.
- పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి, పెండింగ్ అంశాలపై కేంద్ర జలవనరుల శాఖ అధికారులతో మంత్రి నిమ్మల చర్చించారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



## ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ఏకగ్రీవం



## 100 రోజుల్లోనే అన్నా క్యాంటీన్లు ప్రారంభించాం...



- రాష్ట్రంలో అన్న క్యాంటీన్‌లు నిన్న (గురువారం) పున: ప్రారంభ మయ్యాయి.
- పేదలకు ఐదు రూపాయలకే భోజనం అందించే నిమిత్తం
- 2019 సెప్టెంబర్ వైసీపీ కూడా అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తాం అని చెప్పారన్నారు.

# ఎర్రకోట నుంచి గర్జించిన మోదీ..

ప్రస్తుతం బంగ్లాదేశ్ లో కల్లోలం ఇంకా కొనసాగుతుంది.

తన రికార్డు తానే బద్దలు కొట్టిన నరేంద్రుడు..

ఏకంగా దేశ ప్రధాని షేక్ హసీనాను కట్టు బట్టలతో దేశం విడిచి వెళ్లిపోయేలా చేసింది.

దేశ ప్రధాని మోదీ ఇటీవల ఎర్రకోట నుంచి కూడా బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులు అంశంపై స్పందించారు





వివరాలు 2లో..

గత కొన్నినెలలుగా రిజర్వేషన్ల అంశం ఆ దేశాన్ని కుదిపేసింది. ఏకంగా దేశ ప్రధాని షేక్ హసీనాను కట్టు బట్టలతో దేశం విడిచి వెళ్లిపోయేలా చేసింది. మరోవైపు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్, మిగత జడ్జీలు సైతం తమ పదవులను నుంచి తప్పుకునేలా చేసింది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ లో కొన్నిరోజులుగా అశాంతికర పరిస్థితులు నెలకొన్నట్లు తెలుస్తోంది. అక్కడ అల్లరి మూకలు మైనార్టీలుగా ఉన్న హిందువులపై దాడులు చేస్తున్న అనేక ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. హిందు దేవాలయాలు, హిందువుల ఇళ్లలోనికి ప్రవేశించి, అమ్మాయిల్ని అత్యాచారాలు చేయడం, దోచుకోవడం వంటివి చేస్తున్నారు. బలవంతంగా మతమార్పిడులకు కూడా పాల్పడుతున్నారని కూడా అనేకు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో... బంగ్లాదేశ్ లో ఏర్పడిన అనిశ్చితి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనలో బంగ్లా మాజీ పీఎం షేక్ హసీనా ప్రస్తుతం


## మమతా బెనర్జీపై బీజేపీ ఎదురుదాడికి దిగింది.



- అత్యాచారం-హత్య ఘటన ఆ రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలకు కారణమైంది
- మమతా బెనర్జీ సర్కారుపై బీజేపీ, లెఫ్ట్ పార్టీలు విరుచుకుపడుతున్నాయి.
- బాధితురాలికి మద్దతుగా ధర్నాలు, నిరసనలు తెలిపారు.


కోల్‌కతా వైద్యురాలి అత్యాచారం-హత్య ఘటన

## తిరుమలలో 31 కంపార్టుమెంట్లు ఫుల్..



అమరావతి : తిరుమల లో భక్తుల రద్దీ కొనసాగుతుంది . ఆపద మొక్కుల వాడు శ్రీనివాసుడిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 16 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న 76,695 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 34,395 తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.90 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

## బాధితుల కోసం ఏపీ రూ. 10 కోట్లు విరాళం



కేరళ వయనాడ్ బాధితుల కోసం రూ. 10 కోట్ల విరాళాన్ని ప్రకటించింది.

వయనాడ్‌లో జులై 30న కొండ చరియలు విరిగిపడిన ఘటనలో సుమారు 310 మందికి పైగా మరణించగా వేల మంది నిరాశ్రయులయ్యారు.

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేరళ వయనాడ్ బాధితుల కోసం రూ. 10 కోట్ల విరాళాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 10 కోట్లను కేరళ ప్రభుత్వానికి

# ఏపీ ప్రభుత్వ పెద్ద మనసు..

10కోట్ల విరాళాన్ని అందజేసేందుకు సీఎం చంద్రబాబు



వివరాలు 2లో..

- వయనాడ్‌లో జులై 30న కొండ చరియలు విరిగిపడిన ఘటనలో సుమారు 400 మందికి పైగా ప్రజలు మరణించగా.
- వారికి అండగా నిలవడానికి స్వచ్ఛందంగా విరాళాలు అందించాలని కేరళ ప్రభుత్వం కోరింది
- బాధిత కుటుంబాలకు సాయం చేయడానికి ఇప్పటికే పలు రాష్ట్ర ప్రభుత్వాలు,

# డీ 3 ప్రయోగం విజయవంతం

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం ఉదయం నెల్లూరు జిల్లా శ్రీహరికోట షార్ నుంచి ఎస్ఎస్ఎల్వీ –డీ 3 రాకెట్‌ను నింగిలోకి పంపింది. షార్‌లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి ఈ వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగం ద్వారా ఈవోఎస్–08 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. చిన్న చిన్న శాటిలైట్లను అభివృద్ధి చేయటం, అందుకు అనుకూలమైన పేలోడ్ పరికరాలను రూపొందించే లక్ష్యంలో భాగంగా ఇస్రో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. 'ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్' ఈవోఎస్–08ను తక్కువ ఎత్తులోని భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టడం ఈ మిషన్ లక్ష్యం. దాదాపు 6 నెలల తర్వాత ఇస్రో చేపడుతున్న రాకెట్ ప్రయోగమిది. కేవలం రెండు రోజుల ప్రణాళికతో చిన్న చిన్న శాటిలైట్స్‌ను తక్కువ ఖర్చుతో భూ కక్ష్యలోకి చేర్చేందుకు ఎస్ఎస్ఎల్వీ–డీ3 రాకెట్‌తో సాధ్యమవుతుందని ఇస్రో మాజీ సైంటిస్టు ఒకరు చెప్పారు. ఈ ప్రయోగం ద్వారా 175 కిలోల ఈవోఎస్–08 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. విపత్తు నిర్వహణలో సమాచారం ఇచ్చేందుకు ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. పర్యావరణం, ప్రకృతి విపత్తులు, అగ్ని పర్వతాలపై ఇది పర్యవేక్షించనుంది. ఇస్రోకు చెందిన యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో ఈవోఎస్‌ను అభివృద్ధి చేశారు. ఇందులో ఉండే ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ (ఈవోఐఆర్) పెలోడ్ మిడ్–వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రా–రెడ్‌లో చిత్రాలను క్యప్చర్ చేస్తుంది. విపత్తు నిర్వహణలో ఈ సమాచారం ఉపయోగపడుందని ఇస్రో పేర్కొంది.

# ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ఏకగ్రీవం

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ శుక్రవారం ఏకగ్రీవంగా విజయం సాధించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్నికల ధ్రువీకరణ పత్రాన్ని సత్యనారాయణకు అందజేశారు. ఆయన మూడేళ్లపాటు ఈ పదవిలో ఉంటారు. మొత్తం 836 ఓట్లలో వైఎస్సార్‌సీపీకి 530కి పైగా ఓట్లు వచ్చాయి. ఎన్నికల్లో పోటీకి టీడీపీ కూటమి దూరంగా ఉంది. జాయింట్ కలెక్టర్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు సర్టిఫికెట్ తీసుకున్న తర్వాత బొత్స మీడియాతో మాట్లాడారు. బీ ఫామ్ ఇచ్చి పోటీకి ప్రొత్సహించిన పార్టీ అధ్యక్షుడు వైఎస్? జగన్ మోహన్ రెడ్డికి, సహకరించిన జిల్లా నేతలకు ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కూటమి పార్టీలు పోటీ చేయకూడదని నిర్ణయించడంతో వైసీపీ అభ్యర్థి బొత్స ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఈ ఎన్నికలకు సంబంధించి పలు రకాలుగా కసరత్తులు చేసిన కూటమి నేతలు.. చివరికి పోటీ చేయకూడదనే నిర్ణయానికి వచ్చేశారు. నామినేషన్ చివరి రోజున ఈ పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకోవడంతో బొత్స గెలుపు ఖరారైంది.

# తెలుగు రాష్ట్రాల మధ్య 8 ప్రత్యేక రైళ్లు

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం ప్రకటించింది. నర్సాపుర్–సికింద్రాబాద్, కాకినాడ పట్టణం–సికింద్రాబాద్, కాచిగూడ–తిరుపతి మధ్య మొత్తం ఎనిమిది రైళ్లను ఏర్పాటు చేసింది. నర్సాపురం–సికింద్రాబాద్ (07175) రైలు ఆగస్టు 18న (ఆదివారం) నర్సాపుర్‌లో బయల్దేరి మరుసటి రోజు ఉదయాన్నే 5 గంటలకు సికింద్రాబాద్ చేరుకోనుంది. అలాగే సికింద్రాబాద్–నర్సాపుర్ (07176) రైలు ఆగస్టు 19న (సోమవారం) సాయంత్రం 6.20 గంటలకు సికింద్రాబాద్‌లో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు నర్సాపుర్ చేరుకోనుంది. కాకినాడ టౌన్–సికింద్రాబాద్ (07177) రైలు ఆగస్టు 17, 19 తేదీల్లో రాత్రి 9 గంటలకు కాకినాడలో బయల్దేరి ఆ మరుసటి రోజు ఉదయం 9.05 గంటలకు కాకినాడ పట్టణానికి చేరుకుంటుంది. అలాగే ఈనెల 18, 20 తేదీల్లో సికింద్రాబాద్‌లో సాయంత్రం 6.20 గంటలకు బయల్దేరనున్న సికింద్రాబాద్–కాకినాడ టౌన్ (07178) రైలు ఆగస్టు 19, 21 తేదీల్లో ఉదయాన్నే 6.30 గంటలకు కాకినాడ టౌన్‌కు చేరుకోనుంది. కాచిగూడ–తిరుపతి (07455) రైలు ఆగస్టు 16న రాత్రి 10.30 గంటలకు కాచిగూడలో బయల్దేరి ఆగస్టు 17న (శనివారం) ఉదయం 10.25 గంటలకు తిరుపతి చేరుకోనుంది. అలాగే తిరుపతి– కాచిగూడ (07456) రైలు ఆగస్టు 17న తిరుపతిలో రాత్రి 7.50 గంటలకు బయల్దేరి.. మరుసటి రోజు (ఆదివారం) ఉదయం 9.30గంటలకు కాచిగూడకు చేరుకుంటుంది. కాచిగూడ టౌన్–సికింద్రాబాద్ రైలు ఆగస్టు 18న సాయంత్రం 6.30 గంటలకు కాకినాడలో బయల్దేరి మరుసటి రోజు ఉదయాన్నే 6 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకోనుంది. ఇకపోతే 07188 నంబర్ కలిగిన రైలు సికింద్రాబాద్‌లో ఆగస్టు 19న రాత్రి 9 గంటలకు బయల్దేరి మరుసటి రోజు (మంగళవారం) ఉదయం 8 గంటలకు కాకినాడ పట్టణానికి చేరుకుంటుంది.

# 100 రోజుల్లోనే అన్నా క్యాంటీన్లు ప్రారంభించాం...

మొదటి పేజీ తరువాయి

గుంటూరు, ఆగస్టు 16: రాష్ట్రంలో అన్న క్యాంటీన్‌లు నిన్న(గురువారం) పున:ప్రారంభమయ్యాయి. ఈ సందర్భం మంత్రి నారా లోకేష్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే అన్న క్యాంటీన్లు ప్రారంభించామని తెలిపారు. 2019 సెప్టెంబర్ వైసీపీ కూడా అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తాం అని చెప్పారన్నారు. అయితే సర్వే ర్యాలీలో జగన్ రెడ్డి ఫోటో వెయ్యడానికి వేల కోట్లు ఖర్చు చేశారని..అలాంటిది అన్న క్యాంటీన్లకు నిధులు లేవు అని చెప్పారని మండిపడ్డారు. రూ. 200 కోట్లతో అన్న క్యాంటీన్లను నడపించవచ్చారు. సర్వే రాళ్ళ కోసం ఖర్చు చేసిన డబ్బుతో 3 ఏళ్లు అన్న క్యాంటీన్లు నడిపించచ్చన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు పేదవారిని అవమానించారన్నారు. పేద ప్రజల కోసం ఎవరు పని చేస్తున్నారు అనేది ప్రజలు పరిశీలించాలని తెలిపారు. మంగళగిరి నియోజవర్గం చేనేత వర్గాలకు జీఎస్టీ తొలగింపుకు కసరత్తు చేస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. కాగా.. స్వాతంత్ర్యదినోత్సవం రోజు గుడివాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. సతీమణి భువనేశ్వరితో కలిసి స్వయంగా పేదవారికి అన్నం వడ్డించారు. అనంతరం సీఎం దంపతులు కూడా అక్కడే భోజనం చేశారు. నిన్న ఈ పథకానికి సీఎం శ్రీకారం చుట్టగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి. నెల్లూరు, గుంటూరు, తెనాలి, ఏలూరులో జిల్లాలో అన్న క్యాంటీన్లు పండుగలా ప్రారంభమయ్యాయి. మరోవైపు అన్న క్యాంటీన్‌లకు విరాళాలందించే విషయంలో ప్రజల నుంచి భారీగా స్పందన వస్తోంది. పేదలకు ఐదు రూపాయలకే భోజనం అందించే నిమిత్తం పారిశ్రామికవేత్తలు, సాధారణ ప్రజలు, వృద్ధులు సైతం తరలి వచ్చి విరాళాలిస్తున్నారు. బుధవారం ఒక్క రోజే రూ.2 కోట్లకుపైగా విరాళాలు అందాయి.

# ఢిల్లీ చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబు..

మొదటి పేజీ తరువాయి

రెండ్రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు కేంద్రమంత్రులు, పెద్దలను సీఎం చంద్రబాబు కలవనున్నారు. ఇవాళ రాత్రి కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో బాబు సమావేశం కానున్నారు. పోలవరం సహా పలు ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం ఇచ్చే నిధుల గురించి చర్చించనున్నారు. అనంతరం ఎంపీలతో డిన్నర్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈనెల 17న సాయంత్రం 4:30గంటలకు ప్రధాని మోదీతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. అనంతరం 6గంటలకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అవుతారు. అలాగే రాత్రి 7గంటలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై మాట్లాడతారు. అయితే ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్న ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.. డిపార్ట్మెంట్ ఆఫ్ వాటర్ రిసోర్సెస్ సెక్రటరీ దేబశ్రీ ముఖర్జీని కలిశారు. ఆయనతోపాటు రాష్ట్ర జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు, పోలవరం ప్రాజెక్టు సీఈ కె.నరసింహమూర్తి ఉన్నారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి, పెండింగ్ అంశాలపై కేంద్ర జలవనరుల శాఖ అధికారులతో మంత్రి నిమ్మల చర్చించారు.

# బాధితుల కోసం ఏపీ రూ. 10 కోట్లు విరాళం

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం అందజేసింది. వయనాడ్‌లో జులై 30న కొండ చరియలు విరిగిపడిన ఘటనలో సుమారు 310 మందికి పైగా మరణించగా వేల మంది నిరాశ్రయులయ్యారు. బాధితులను ఆదుకునేందుకుగాను ఆయా రాష్ట్రాలు స్పందించి తోచిన సహాయాన్ని అందజేశారు. ఇందుల్లో భాగంగా ఏపీలోని కూటమి ప్రభుత్వం రూ. 10 కోట్ల విరాళాన్ని అందజేసింది. వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు సైతం వయనాడ్ బాధితులకు అండగా నిలుస్తున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ప్రభాస్ రెండు కోట్లు, చిరంజీవి, చరణ్ కోటి రూపాయలు, అల్లు అర్జున్ రూ. 25 లక్షలు, రష్మిక మందన్నా రూ.10 లక్షలు, నిర్మాత నాగవంశీ రూ. 5 లక్షలు, సెలబ్రిటీలు కేరళ రాష్ట్ర సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళాలు అందజేశారు. అలనాటి హీరోయిన్లు మీనా, కుష్బూ, సుహాసిని, మరికొంతమంది సినీతారలు నేరుగా వెళ్లి కోటి రూపాయల చెక్కును కేరళ ముఖ్యమంత్రికి అందజేశారు.

# ఏపీ ప్రభుత్వ పెద్ద మనసు..

మొదటి పేజీ తరువాయి

అమరావతి: వయనాడ్ బాధితులకు మేమున్నామంటూ ఏపీ సర్కార్ ముందుకు వచ్చింది. కేరళ వయనాడ్ బాధిత కుటుంబాల కోసం ఏకంగా రూ.10కోట్ల విరాళాన్ని అందజేసేందుకు సీఎం చంద్రబాబు సర్కార్ నిర్ణయించింది. ఈ మొత్తాన్ని ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి కేరళ సీఎం సహాయనిధికి శుక్రవారం అందజేసింది. వయనాడ్‌లో జులై 30న కొండ చరియలు విరిగిపడిన ఘటనలో సుమారు 400 మందికి పైగా ప్రజలు మరణించగా.. వందల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. బాధితులంతా సర్వస్వం కోల్పోయారు. వారికి అండగా నిలవడానికి స్వచ్ఛందంగా విరాళాలు అందించాలని కేరళ ప్రభుత్వం కోరింది. బాధిత కుటుంబాలకు సాయం చేయడానికి ఇప్పటికే పలు రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ నేతలు, కంపెనీల అధినేతలు, ప్రముఖులు, సామాన్యులు ముందుకువచ్చారు.

### అండగా తెలుగు చిత్ర పరిశ్రమ..

వయనాడ్ బాధితులను ఆదుకునేందుకు టాలీవుడ్ నుంచి యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ రూ.2 కోట్లు, మెగాస్టార్ చిరంజీవి ఆయన కుమారుడు రాంచరణ్ రూ.కోటి, అల్లు అర్జున్ రూ.25 లక్షలు, రష్మిక మందన్నా రూ.10 లక్షల చొప్పున విరాళాలు అందించారు. సీనియర్ నటులు సుహాసిని, శ్రీప్రియ, కుష్బూ, మీనా, కళ్యాణి ప్రియదర్శన్, లిస్సి లక్ష్మి, శోభన రూ.కోటి చెక్కును కేరళ సీఎం పినరయి విజయన్‌కి అందించారు. తమిళనాడు సర్కార్ రూ. 5 కోట్లు ఆ రాష్ట్ర సీఎం సహాయనిధికి అందజేసింది.

# హైదరాబాద్‌కు హై అలర్ట్..

మొదటి పేజీ తరువాయి

చందానగర్, మియాపూర్, అల్విన్, చందానగర్, పటాన్ చెరు, అమీన్‌పూర్, ఇస్నాపూర్, బీరంగూడ, బీహెచ్ఈఎల్, హైటెక్ సిటీ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్ తదితర ప్రాంతాల్లో గురువారం వర్షాలు దంచికొట్టాయి.

**ఇవాళ(ఆగస్టు 16) కూడా హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో సాయంత్రం నుంచి వర్షాలు దంచికొడుతున్నాయి.**

కూకట్‌పల్లి, మూసాపేట్, కేపీహెచ్‌బీ, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్‌లో భారీ వర్షం కురుస్తోందని, పటాన్‌చెరు, రామచంద్రాపురం, అమీన్‌పూర్, అమీర్‌పేట, వెంగళరావు నగర్, యూసఫ్‌గూడ, ఐడీఏ బొల్లారం, గుమ్మడిదలలో అతి భారీ వర్షాలు పడుతున్నాయని అధికారులు తెలిపారు. రానున్న రెండు మూడు రోజులపాటు నగరవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచిస్తున్నారు.

చాదర్ ఘట్ మార్గంలో ట్రాఫిక్ జామ్..

వానలతో చాదర్ ఘాట్, మలక్ పేటలలో వరద నీరు నిలిచింది. చాదర్ ఘాట్ నుంచి మలక్ పేట, దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఐటీ కారిడర్ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ స్తంభించిందని పోలీసులు తెలిపారు. రాత్రి వరకు నిరంతరాయంగా వర్షం కురుస్తుందని.. నగర పౌరులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. అత్యవసరమైతేనే బయటకు రావాలంటూ జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరించారు. ఏదైనా అనుకోని విపత్తు సంభవిస్తే వెంటనే 040-21111111,



9000113667 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. అయితే నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లన్నీ జలమయం కావడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మొదటి పేజీ తరువాయి

జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలకు చెందిన 11 విద్యార్థి బృందాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహూతుల్ని అలరించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలలో కొక్కిరాపల్లి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ప్ర థమ, తానాం ఎంజేపీఏపీ బీసీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ, కశింకోట జెడ్పీ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచి, మంత్రి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. వినరండి చిట్టితమ్ముల్లారా అంటూ శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. ఐదారు నిమిషాల గీతంలో దేశస్వాతంత్ర్య కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో కళ్లకు కట్టినట్లు చూపించారు. బ్రిటిష్‌వాదుల నుంచి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు పోరాడిన పటిమను ప్రదర్శించారు. పాతగుంటూరు యాదవ ఉన్నత పాఠశాల విద్యార్థులు పుణ్యభూమి నా దేశం అంటూ గీతానికి ఆలపించారు. అదే విధంగా సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మనదేశం మన భారతదేశం అంటూ నృత్యాలు చేశారు. ఇక ప్రభుత్వ శాఖల శకటాలు ప్రదర్శనగా బయలుదేరాయి. అన్న క్యాంటీన్లు, పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ, వైద్య, విద్యా, అగ్నిమాపక ఇతరత్రా శాఖల వాహనాలు వరుసగా రావడంతో వాటిని సెల్‌ఫోన్లల్లో బంధించేందుకు నగర వాసులు ఆసక్తి చూపారు. శకటాలలో రవాణా శాఖకు ప్రథమ, అగ్నిమాపక శాకకు ద్వితీయా, విద్యాశాఖకు తృతీయ బహుమతి లభించింది.

### పేలవంగా దుకాణాలు..

మైదానంలో తాత్కాలిక ప్రభుత్వ శాఖల దుకాణాలు వీక్షించేందుకు సందర్శకులు, నగర వాసులకు అవకాశం లేకుండా పోయింది. మంత్రి నారా లోకేష్ సందర్శించే వరకు దుకాణాల వద్దకు ఎవర్నీ అనుమతించలేదు. దుకాణాల వద్ద పోలీసుల పహారా ఏర్పాటు చేశారు. ఒక్కొక్క స్టాల్ వద్ద సివిల్‌లో కానిస్టేబుళ్లు విధులు నిర్వర్తించారు. దీంతో ఎండ వేడిమికి తట్టుకోలేక చాలామంది అక్కడి నుంచి వెళ్లిపోయారు. సుమారు 11.30 తర్వాత మంత్రి నారా లోకేష్ దుకాణాలను సందర్శించారు. ఆయా శాఖల ప్రాధాన్యతను ప్రభుత్వ ఉద్యోగులు మంత్రి లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి లోకేష్ దుకాణాలు సందర్శించి వెళ్లాక దుకాణాలు వెలవెలబోయాయి. దీంతో ఆ దుకాణాలను కేవలం మంత్రి లోకేష్ మెప్పు కోసం ఏర్పాటు చేసినట్లుగా మారిందని పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గళ్ళా మాధవి, మహమ్మద్ నసీర్, తెనాలి శ్రావణ్ కుమార్, బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్సీలు చంద్రగిరి ఏసురత్నం, కె.ఎస్.లక్ష్మణరావు, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ్, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, తెనాలి సబ్ కలెక్టర్ ప్రకార్‌జైన్, డిప్యూటీ మేయర్ షేక్.సజీల తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రకోట నుంచి గర్జించిన మోదీ..

మొదటి పేజీ తరువాయి

భారత్ లో ఆశ్రయం పొందారు. అదే విధంగా దేశ ప్రధాని మోదీ ఇటీవల ఎర్రకోట నుంచి కూడా బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులు అంశంపై స్పందించారు. ముఖ్యంగా హిందుదేవాలయాలు, హిందువులపైదాడులు ఘటన ఆందోళన కల్గిస్తుందని అన్నారు.దీనిపైన ఆ దేశంలో తొందరలోనే పరిస్థితులు సర్దుమణిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకొవాలన్నారు. బంగ్లాలో ఉన్న హిందువుల గురించి.. 140 కోట్ల భారతీయులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని మోదీ అన్నారు. ఈ నేపథ్యంలో బంగ్లాలో ఏర్పాటు అయిన తాత్కాలిక ప్రభుత్వానికి అధినేతగా ఉన్న మహమ్మద్ యూనస్.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఈరోజు స్వయంగా ఫోన్ చేసీ మరీ మాట్లాడారు. బంగ్లాదేశ్‌లో ఉన్న హిందువులతోపాటు మైనారిటీల అందరి భద్రతను కాపాడతామని చెప్పారు. తమ ప్రభుత్వం హిందువుల్ని కాపాడటంలో పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని కూడా బంగ్లా ప్రధాని హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని స్వయంగా ప్రధాని మోదీ ట్విటర్ వేదికగా వెల్లడించారు. తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ.. బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న మహమ్మద్ యూనస్ మధ్య ఫోన్ సంభాషణ కొనసాగింది. మహమ్మద్ యూనస్ తనకు ఫోన్ చేసినట్లు మోదీ పేర్కొన్నారు. వీరిద్దరి సంభాషణకు సంబంధించిన విషయాన్ని మోదీ.. ట్వీట్ చేశారు. బంగ్లాదేశ్‌లో ఉన్న హిందువులకు, మైనారిటీలకు రక్షణ కల్పిస్తామని ప్రధాని నరేంద్ర మోదీకి మహమ్మద్ యూనస్ హామీ ఇచ్చాని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులపై మాట్లాడినట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, ప్రజల శ్రేయస్సు, స్థిరమైన, శాంతియుత వాతావరణం ఏర్పడే దిశగా బంగ్లాకు భారత్ మద్దతుంటుందని మోదీ పేర్కొన్నారు.

దేశంలో మోదీ మేనియా.. అస్సలు ఊహించి ఉండరు..

అదే విధంగా.. బంగ్లాదేశ్‌లోని హిందువులు, మైనారిటీలందరికీ రక్షణ, భద్రతకు మహమ్మద్ యూనస్ హామీ ఇచ్చారని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు.. మహమ్మద్ యూనస్.. ఇటీవల బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని ఢాకేశ్వరి ఆలయాన్ని సందర్శించారు. ఈ క్రమంలో అక్కడి వారు.. హిందువులపై దాడులు, ఆస్తులు విధ్వసంపై .. యూనస్ కు చెప్పినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా.. బంగ్లాలో హింసాకాండకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని యూనస్ హామీ ఇచ్చినట్లు సమాచారం.

# మమతా బెనర్జీపై బీజేపీ ఎదురుదాడికి దిగింది.

మొదటి పేజీ తరువాయి

ఆ రాష్ట్రంలో రాజకీయ ప్రకంపలనకు కారణమైంది. మమతా బెనర్జీ సర్కారుపై బీజేపీ, లెఫ్ట్ పార్టీలు విరుచుకుపడుతున్నాయి. గత వారం కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో 31 ఏళ్ల పీజీ ట్రైనీ మహిళా డాక్టర్‌పై అత్యంత పాశవికంగా అత్యాచారం జరిగింది. మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో నైట్ డ్యూటీలో ఉన్న సమయంలో ఆమెపై సంజయ్ రాయ్ అనే వ్యక్తిని దారుణానికి ఒడిగట్టానే ఆరోపణల్ని ఎదుర్కొంటున్నాడు. ఈ ఘటనతో దేశవ్యాప్తంగా వైద్యులు రోడ్డెక్కారు. బాధితురాలికి మద్దతుగా ధర్నాలు, నిరసనలు తెలిపారు. ఇప్పటికే ఈ కేసును కలకత్తా హైకోర్టు సీబీఐకి అప్పగించింది. ఇదిలా ఉంటే, గురువారం వైద్యులు నిరసన తెలుపుతున్న సందర్భంలో కొందరు దుండగులు ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిపై దాడి చేశారు. ఈ ఘటనలో సీపీఎం, బీజేపీ దాని మిత్రపక్షాల ప్రమేయం ఉందని సీఎం మమతా బెనర్జీ ఈ రోజు అన్నారు. ఈ రోజు బాధిత వైద్యురాలికి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. నిందితుడిని ఉరితీయాలని ఆమె



డిమాండ్ చేశారు. అత్యాచారం, హత్య వెనక ఉన్న నిజాన్ని మరుగునపరిచేందుకు ప్రత్యర్థులు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు.

### ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన ఆరోగ్య సేవలను అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ..

నిజాలు బయటకు రావాలని కోరుకుంటున్నామని, కానీ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తూ నిజాన్ని దాచి పెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ చర్యల్ని ఖండిస్తున్నామని, దోషుల్ని ఖఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రి విధ్వంసం వెనక బీజేపీ, సీపీఎంలు ఉన్నాయని, సాక్ష్యాలు ధ్వంసం చేయడానికి ఆస్పత్రిపై దాడి చేశారని ఆమె ఆరోపించారు. బెంగాల్‌లో అశాంతి సృష్టించేందుకు రెండు పార్టీలు ఒకటయ్యాయని విమర్శించారు. చాలా వీడియోల్లో సీపీఎం, బీజేపీ జెండాలు ఉన్నాయని చెప్పారు. ఇదిలా ఉంటే, మమతా బెనర్జీపై బీజేపీ ఎదురుదాడికి దిగింది. ఆర్జీ కర్ ఆస్పత్రి దాడి వెనక టీఎంసీ గుండాలు ఉన్నారని, పోలీసులు వారికి సురక్షితమైన మార్గాన్ని అందించి పారిపోయాలా చేశారని బీజేపీ నేత సువేందు అధికారి ఎక్స్ వేదికగా ఆరోపించారు. ఈ విధ్వంసానికి పాల్పడిన వారిలో 25 మంది పోలీసులు అరెస్ట్ చేశారు.

# తెలంగాణలో పదవుల పందేరానికి మరోసారి బ్రేక్ పడిందా?

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో పదవుల పందేరానికి మరోసారి బ్రేక్ పడిందా? కాంగ్రెస్‌లో అపరిమిత ప్రజాస్వామ్యమే పదవుల భర్తీకి అడ్డుగా మారిందా? సీనియర్ల పంతంతో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గ నియామకంపై అధిష్ఠానం అడుగు ముందుకు వేయలేకపోతోందా? సీఎం రేవంత్‌రెడ్డి తాజా పర్యటన తర్వాతైనా పరిస్థితిలో మార్పురాలేదా? సీనియర్లు పట్టువీడకపోవడం వల్ల ఆశావహులు మరికొన్నాళ్లు నిరీక్షించాల్సిందేనా? తెలంగాణ కాంగ్రెస్ పాలిటిక్స్‌లో తాజా అప్డేట్స్ ఏంటి? మంత్రి, పీసీసీ చీఫ్ పదవులపై ఆశలు పెట్టుకున్న నేతలు మరికొన్నాళ్లు వేచిచూడక తప్పని పరిస్థితి కనిపిస్తోంది. కాంగ్రెస్ మార్క్ రాజకీయంతో పదవుల భర్తీ ప్రక్రియ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఒక్క అడుగూ ముందుకు పడలేదని సమాచారం. రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ చీఫ్ నియామకంపై కొంత కాలంగా కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తున్నా పార్టీలో ఏకాభిప్రాయం కుదరక మళ్లీ మళ్లీ వాయిదా పడుతోంది. తాజాగా ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి ఈ సారి ఎలాగైనా అధిష్ఠానం నుంచి గ్రీన్ సిగ్నల్ తేవాలని ప్రయత్నిస్తున్నా, సీనియర్ల మోకాలడ్డుతో మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ లభించలేదని తెలుస్తోంది. ప్రస్తుతం పీసీసీ చీఫ్‌తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారు. జూన్ 27తో పీసీసీ చీఫ్ పదవీకాలం ముగియడంతో కొత్త వారిని నియమించాలని భావించింది కాంగ్రెస్ అధిష్టానం. రకరకాల సమీకరణలపై సీనియర్లతో చర్చించింది.

ఎప్పటికప్పుడు వాయిదా

ఐతే ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ వస్తోంది. ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు పలువురు నేతలతో అధిష్ఠానం రెండుసార్లు చర్చించింది. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ పేర్లు పరిశీలనకు వచ్చినా, ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మరోసారి వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఎంపీగా బలరాం నాయక్, ఎమ్మెల్సీగా మహేశ్ కుమార్ గౌడ్ ఉండటంతో మధుయాష్కీ వైపే కొంత మొగ్గు ఉన్నప్పటికీ లైన్ మాత్రం




క్లియర్ అవ్వడం లేదంటున్నారు. ఇక మంత్రివర్గ విస్తరణలో తమ అనుచరులకు పదవులు ఇప్పించుకోవాలని సీనియర్లు ప్రయత్నస్తుండటంతో ఆ ప్రక్రియ ముందుకు కదలడం లేదు. ఇటు మంత్రివర్గం, అటు పీసీసీ చీఫ్ నియామకంలో ఒకదానికొకటి లింకు పెట్టడంతో పదవుల భర్తీ నాన్‌స్టాప్ సీరియల్‌గా మారిపోయింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉండగా, దాదాపు 12 మంది పోటీ పడుతున్నారు. మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేని జిల్లాలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్‌సాగర్ రావు, వివేక్ పోటీ పడుతున్నారు. వీరిలో ప్రేమ్‌సాగర్‌రావు పేరును డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బలంగా సమర్థిస్తుంటే వివేక్ వైపు సీయం రేవంత్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. అటు వివేక్ సోదరుడు మాజీ మంత్రి వినోద్ కూడా తనవంతు ప్రయత్నాలు తాను చేసుకుంటున్నారు. దీంతో ఆ జిల్లాలో ఎవరికి చోటు ఇవ్వాలనేది తేల్చుకోలేకపోతున్నారంటున్నారు. అదేవిధంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్‌రెడ్డి, మదన్మోహనరావు మధ్య పోటీ కనిపిస్తోంది. ఇద్దరూ ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారంటున్నారు. సుదర్శన్ రెడ్డి వైపు రేవంత్ మొగ్గు చూపుతుంటేఇతర సీనియర్ల సహకారం, ఢిల్లీ లాబీయింగ్ చేస్తున్నారట మదన్ మోహన్. ఇక రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌డ్డి పోటీ పడుతుంటే హైదరాబాద్ కోటాపై దానం నాగేందర్ ఆశలు పెట్టుకున్నారు. ఇక మంత్రివర్గంలో బెర్తు కోసం తనకు హామీ ఇచ్చారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పట్టుబడుతుండగా, అదే జిల్లా నుంచి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎస్టీ సామాజిక వర్గం నుంచి బాలు నాయక్ తమవంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

పరిశీలనలో మరింత మంది పేర్లు

మున్నూరు కాపు వర్గం నుంచి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి శ్రీహరి ముదిరాజ్ మంత్రి పదవి ఆశిస్తున్నారు. బీసీ రజక కోటాలో రేవంత్ కు సన్నిహితుడైన వీర్లపల్లి శంకర్ తన పేరును పరిశీలించాలని కోరుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో బి.ఆర్.ఎస్ ను ఎదుర్కోవాలంటే తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని మైనంపల్లి రోహిత్ కోరుతుండగా. అక్కడ హరీశ్, రఘునందన్ లాంటి వారికి చెక్ పెట్టేందుకు రోహిత్ సరైనోడేనని భావనలో సీఎం ఉన్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ఈసారి మంత్రివర్గంలో తనకు అనుకూలమైన వ్యక్తులను తీసుకునేందుకు ప్రయత్నిస్తుంటే.. చాపకింద నీరులా సీనియర్ నేతలు తమ సన్నిహితులకు బెర్త్ కోసం పట్టుబడుతున్నారని చెబుతున్నారు. దీంతో మంత్రివర్గం విషయంలో లెక్కలు ఏమాత్రం సరితూగడం లేదని సమాచారం. మంత్రివర్గ లెక్కలు కుదిరితే.. పీసీసీ అంశాన్ని తేల్చవచ్చని భావిస్తోన్న అధిష్ఠానం రెండింటినీ వాయిదా వేసినట్లు చెబుతున్నారు. దీంతో ముచ్చటగా మూడోసారి కూడా పీసీసీ, మంత్రివర్గ విస్తరణ అంశం వాయిదా పడినట్లేనంటున్నారు. ఇక రాష్ట్రంలో అగ్రనేతలు పర్యటన ఉన్నందున ఈ నెలలో పదవుల భర్తీ ఉండదని, రాజ్యసభ ఎన్నికల తర్వాత సెప్టెంబర్లోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని తెలుస్తోంది. ఏదేమైనా సీనియర్ల పంచాయతీ మరోసారి ఆశావహుల ఆశలపై నీళ్లు చల్లేసింది.

## మొయినాబాద్ మండలం లో కాంగ్రెస్ పార్టీ నాయకుల భారీ ర్యాలీ..!!

**-ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళలను ఉద్దేశించి అనుచిత వాక్యానికి నిరాశన..!!**

**-కె టీ ఆర్ దిష్టి బొమ్మ దహనం..!!**

**-ముఖ్య అతిథిగా హాజరైన చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేనా బీమ్ భారత్..!!**



వికారాబాద్ జిల్లా మొహినాబాద్ **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత ఆర్టీసీ బస్సు లో ప్రయాణిస్తున్న మహిళలను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలకి నిరసనగా చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ , అధికార ప్రతినిధి గౌరీ సతీష్ మరియు మండల అధ్యక్షులు సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఈ రోజు కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు అనంతరం తెలంగాణ ఆడబిడ్డలు అంటే చులకనగా అపహేళనగా మాట్లాడుతున్నారు దీనికి తెలంగాణ మహిళలు అందరికి క్షమాపణ చెప్పాలని కేటీఆర్ రాజీనామా చేయాలని కోరారు... ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచ్లు మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.......

## కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం...



వాంకిడి **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :**వాంకిడి మండల కేంద్రంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు మహిళలపై అనుచిత వాక్యాలకు నిరసనగా జాతీయ రహదారిపై కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ తమ మాటలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, గత అసెంబ్లీ ఎన్నికలలో బి ఆర్ఎస్ ప్రభుత్వానికి మహిళలు ఏ విధంగా గుణపాఠం నేర్పారో గుర్తుంచుకోవాలని, హితవు పలికారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఉష, పట్టణ అధ్యక్షులు మండోకర్ అనిల్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పొర్ల శంకర్, యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, సీనియర్ నాయకులు జమాల్పూర్ సుధాకర్, మండోకర్ మల్లయ్య, వాడై పాండు, మాజీ సింగిల్ విండో చైర్మన్ మండోకర్ దాదాజీ, బొట్టుపల్లి జయరాం, దీపక్ ముండే, కొబ్ర గాడే,విలాస్ పందిర్ల గుండయ్య, చునర్కర్ శివాజీ, తేలి వారి ప్రకాష్, సామేల రమేష్, మంద సాయి గౌడ్, గుర్నులే సోంబాయి, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వాడవాడలా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




రాజవొమ్మంగి, **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :**అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక ఎపిఆర్ కళాశాలలో గురువారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి,ఆమె భర్త నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు ఎం విజయభాస్కర్ లు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి జాతీయ జెండా ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు ఫలితమే మనందరికీ స్వాతంత్ర్యం వచ్చిందన్నారు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశానికి పేరు తేవాలని చంద్రబాబు నేతృత్వంలో భావితరాలకు బంగారు భవిష్యత్తు విజన్ 2047 తీసుకురావడం జరిగిందని ఆమె పేర్కొన్నారు అనంతరం కోటి ఇరవై లక్షల రూపాయలుతో కూడిన సిసి రోడ్లుకు ఆమె మండలంలోని పలు గ్రామాల్లో శంకుస్థాపనలు నిర్వహించారు ఈకార్యక్రమంలో ఆమె వెంట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు మఠం విజయభాస్కర్,మండల టిడిపి కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు జనసేన పార్టీ కన్వీనర్ బొదిరెడ్డి త్రిమూర్తులు జెడ్పీటీసీ వడుగుల జ్యోతి ముప్పన సావిత్రి చీడిపల్లి అప్పారావు అంకం రవి కుమార్ పివిఎస్ అప్పారావు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు జాతీయ నాయకులు విగ్రహాల వద్ద స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు

## మహిళలను కించపరిస్తే ఊరుకోం.....

**ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్....**




ఆసిఫాబాద్. **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** ఆసిఫాబాద్ నియోజక వర్గం లో అంబేద్కర్ చౌక్ దగ్గర దిష్టి బొమ్మ దహనం చేశారు ఈ తరుణం లో శ్యామ్ నాయక్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కు ఇచ్చిన మాటా ప్రకారము ఉచిత ప్రయాణం అమలు చెస్తే మింగుడు పడని బాధ్యత గల పదవిలో కొనసాగుతు ఇలా మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు ప్రభుత్వము అమలు చేస్తున్న పథకాలు సహించలేక ఇలా పగ తీర్చుకోవడానికి ప్రయత్నం చెస్తే కటిన చర్యలు తీసుకుంటామని పిలుపు ఇచ్చారు మరో సారి పునరావృతం కాకుండా చూసుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక నాయకులు నిజాం, మారుతి పటేల్,శంకర్ పటేల్,జక్కన్నా,బాళేష్, గడ్డల సత్తయ్య,మల్లికార్జున్, వెంకటేష్,మిలింద్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## సెలబ్రిటీల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న అశోక్




కరీంనగర్ **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** మఠం అశోక్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.మన విల్లేజ్ సినిమా చానల్ అధినేత, నిర్మాత, టీచర్, దర్శకుడు, బడుకోలు దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో షాలువతో సన్మానించి , కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో కలర్ సత్తన్న, గన్నవరం సుదర్శన్,భునాథచారి, ధీకొండ భాస్కర్, కీసర వెంకట స్వామి,మడుపు శ్రీనివాస్, చిరంజీవరెడ్డి, శ్రీరామోజు మధు, శ్రీరామోజు అశోక్ చారి,నిమ్మల శ్రీనివాస్, నిమ్మల యాదగిరి, రోషిని రజాక్, శాంత కుమార్ సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని మంజూరు చేయాలి.... జిల్లా కార్యదర్శి దుర్గం.



వాంకిడి. **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :**.వాంకిడి మండలంలో గల ఎస్సీ బాలికల వసతి గృహం మూత పడి దాదాపుగా 10 సంవత్సారాలు అయిన పరిస్థితి అప్పటి నుండి ఆ వసతి గృహం నిరుపయోగంగా ఉండడం జరుగుతుంది కొన్ని కోట్ల రూపాయలతో నిర్మించిన భవనం ఉపయోగంగం లేక పోవడం చాలా బాధాకరం ఆ భవనాన్ని ఉపయోగించుకొచ్చా పోవడం వలన కొట్టంలగా మారింది వెంటనే జిల్లా అధికారులు స్పందించి ఆ భవనంలో ఎస్సీ కళాశాల హాస్టల్ ను మంజూరు చేసి మండల విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా చూడాలని కోరుతున్నాం ఎందుకంటే మండలంలో మోడల్ డిగ్రీ కళాశాలలో పాటు జూనియర్ కళాశాల విద్యార్థులు చదువుతున్నారు వారికి వసతి లేక సుదూర ప్రాంతాల నుండి రాకపోకలు కొనసాగిస్తున్నారు కావున మండల కేంద్రంలో ఎస్సీ కళాశాల వసతి గృహాన్ని మంజూరు చేస్తే మండల విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుంది కావున జిల్లా అధికారులు వెంటనే స్పందించి మూత పడినా ఎస్సీ బాలికల వసతి గృహ భవనంలో బాలికల కళాశాల వసతి గృహం మంజూరు చేయాలని కోరుతున్నాము.

## పౌరసరఫరాల డిటి సస్పెన్షన్



వెలేరుపాడు **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** జీలుగుమిల్లి మండలం పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దార్ సురేంద్ర పై సస్పెన్షన్ వేటు పడింది. వరదల సమయంలో కుక్కునూరు వేలేరుపాడు గ్రామాలకు ఇన్చార్జిగా పనిచేశారు. గత నెల 31 వ తారీఖున ఇద్దరు రేషన్ డీలర్లతో కలిసి వెలేరుపాడు మండలం శివకాశి పురం నుంచి 40 క్వింటాల ఉల్లిపాయలు, 21 క్వింటాల బంగాళదుంపలు, వాహనంపై అక్రమంగా తరలిస్తుండగా, మాధవరం వద్ద పట్టుకొని జనసేన నాయకులు తాసిల్దారుకు అప్పగించారు. విచారణ చేయగా, డీటీని సస్పెండ్ చేసి ఉత్తర్వులు జారీ చేశారు.

## మహిళలను కించపరిస్తే ఊరుకోం



చొప్పదండి, **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి విజయవంతంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంలోని ఉచిత బస్సు ప్రయాణం పట్ల, అందులో ప్రయాణం కొనసాగిస్తున్న పేదింటి మహిళల్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు గారి వైఖరిని తప్పుపడుతూ చొప్పదండి మండల, పట్టణ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వారి పరిపాలనలో మహిళలకు కనీస గౌరవ, మర్యాదలు ఇవ్వకుండా వారికి ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పించకుండా నిర్లక్ష్యం చేశారని దీన్నిబట్టి వారికి మహిళలపై ఉన్న గౌరవం ఏపాటిదో అందరికీ తెలిసిన విషయమే అన్నారు. కనీసం అధికారం కోల్పోయి ప్రతిపక్షంలో ఉన్నపటికీ వారి ప్రవర్తనలో మార్పు రాకుండా, మహిళలను కించపరిచేలా రికార్డింగ్ డాన్సులు చేసుకొమ్మంటూ మాట్లాడటం వారి దొరతనాన్ని నిదర్శనమన్నారు. మొన్నటి ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టినప్పటికీ వారి అహంకార ధోరణి మార్చుకోలేదని, ఇలాంటివి మళ్ళీ పునరావృతం కాకుండా నోరు అదుపులో పెట్టుకుని బేషరతుగా మహిళలకు క్షమాపణ చెప్పాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ తిరిగినా మహిళలచే చీపురు దెబ్బలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు చిలుముల స్వప్న, పట్టణ అధ్యక్షురాలు గుంటి స్వరూప, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, పత్తిపాక నరేష్, నాయకులు నిజానపురం చందు, కట్టెకోల లక్ష్మన్, దూస కైలసపతి, పెద్ది రాజేందర్, కోలపురి శ్రీకాంత్, గడమల్ల గంగారాం, జక్కుల జనార్దన్, రవీందర్ రెడ్డి, మామిడి శ్రవణ్, ఈర్ల కుమార్, పాలూరి ప్రసాద్, జహంగీర్, కళ్యాణపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పట్టణ బంద్ ప్రశాంతం హిందూ సంఘాల ఐక్య వేదిక



చొప్పదండి **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్నటువంటి అరాచకం హత్యాకాండలకు నిరసనగా బంగ్లాదేశ్లో మతసామరస్యం నెలకొనేలా బంగ్లాదేశ్లో మత చాందసవాదులకు వ్యతిరేకంగా చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని హిందూ సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు చొప్పదండి బంద్ కు పిలుపును ఇవ్వడం జరిగింది.పట్టణ వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బందులో పాల్గొనడం జరిగింది.పట్టణ ప్రజలు కుల వర్గ సంఘాలకు అతీతంగా సంఘటితమై చొప్పదండి పురవీధుల గుండా హిందూ వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ తీయడం జరిగింది.ఈ బంద్ లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి కృష్ణ, హిందూ సంఘాల ఐక్య వేదిక సభ్యులు కొల్లూరి ఆనందం, దండె లింగన్న, చేపూరి సత్యనారాయణ, బత్తిని ప్రశాంత్, మోలుమురి రమేష్, పొన్నాల తిరుపతి, దూస రాము, ఎన్నం మునింధర్, కొక్కుల కనకయ్య, చీకట్ల లచ్చన్న, బొల్లం సాంబమూర్తి, పచ్చునూరి తిరుపతి, చెట్ల రాంకిషన్, చెట్టిపెల్లి కిషన్, గుర్రం ఆనందరెడ్డి, రవీందర్ రెడ్డి మోలుమురి రాజేశం, సిరిపురం శ్రీనివాస్, గంగారాం, ఇప్పనపెల్లి రాజేశం, మంచికట్ల మల్లేష్, చిల్ల శ్రావణ్, గుండేటి శివ, తాడూరి శివ, చల్ల అనూష్, నలుమాచు సుధాకర్, కొక్కుల శ్రీనివాస్, మరియు వివిధ సంఘాలు, వాణిజ్య వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, హొటల్స్, షాపింగ్ మాల్స్ ల సభ్యులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## షాబాద్ మండలం లో కాంగ్రెస్ పార్టీ నాయకుల భారీ ర్యాలీ కె టీ ఆర్ దిష్టి బొమ్మ దహనం

**-పేద మధ్య తరగతి మహిళాభివృద్ధిని ఓర్వలేని**

**కేటిఆర్ వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలి!**

**-చేవెళ్ల కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జి భీం భరత్ డిమాండ్**



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** ఉచిత ప్రయాణ సౌకర్యం ద్వారా ప్రయాణించే మహిళలు, అల్లికలకు, రికార్డింగ్ డ్యాన్స్ లకు ఉపయ్9జిస్తున్నారని కేటీఆర్ చేసిన దిగజారుడు వ్యాఖ్యలు తెలంగాణ, మహిళ ల పట్ల, ముఖ్య పెద మధ్య తరగతి మహిళల పట్ల కేటీఆర్ కి ఉన్న చిన్న చూపుని , బూజుపట్టిన దొరల పెత్తందారీ తనాన్నీ తెలియ చేస్తుందని, ఇటువంటి వ్యాఖ్యలను నేటి నాగరిక ప్రపంచంలో లో ముఖ్యం గా మహిళ ల ఆత్మ గౌరవం పట్ల చిత్తశుద్ధితో పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వం క్షమించదు అని చేవెళ్ల కాంగ్రెస్ ఇన్ చార్జ్ భీం భరత్ కేటీఆర్ ను, అతని వ్యాఖ్యలను ఖందించని బి ఆర్ ఎస్ పార్టీ ని హెచ్చరించారు. మహిళలు ఉచిత బస్ వినియోగించుకొని, రోజు వారీ, కూలి పనులకు, చిన్న, చిన్న వ్యాపారాలను పల్లెల నుంచి వచ్చి పట్టణాలలో చేసుకొని ఆర్థిక స్వావలంబన ను పొందుతున్నారని, ఈ మాత్రం ఇంగిత జ్ఞానం లేని కేటీఆర్, తన అహంకార పూరిత, గడీ ల పాలన అనుభవంతో, అటువంటి పెద, దిగువ మధ్య తరగతి మహిళ ల ఆత్మ గౌరవాన్ని కించ పరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను, నేడు తెలంగాణా, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు, యావత్ నాగరిక సమాజం ఖండిస్తుందని తెలిపారు ఇప్పటికైనా టీఆర్ఎస్ అగ్ర నాయకత్వం సిగ్గుపడి, కేటీఆర్ తో తెలంగాణ మహిళా లోకానికి బేషరతు క్షమాపణ చెప్పాలని భీం భరత్ డిమాండ్ చేశారు. అందులో భాగంగా కేటీఆర్ డిస్తి బొమ్మ ను తగలబెట్టి, కేటీఆర్, మరియు బి ఆర్ ఎస్ అహంకారాన్ని ఖండించిన ప్రజల ను, పార్టీ శ్రేణులకు ఆయన తన సంఘీభావం తెలిపారు. పదేళ్ల దొరల పాలనను అంతం చేసి, ప్రజా పాలన తెచ్చుకున్నారన్న అక్కసు తోనే, పేదలు, ముఖ్యంగా మహిళ లను అవకాశం వచ్చినప్పుడల్లా, బి ఆర్ ఎస్ పార్టీ దిగజారుడు వ్యాఖ్యలను చేసి తమ మానసిక మండ బుద్ధి ని చాటుకుంటుందని తెలిపారు, ఎవరెన్ని తప్పుడు , దిగా జారుడు వ్యాఖ్యలు చేసినా తెలంగాణా మహిళా లోకాన్ని అభివృద్ధి పథం లోకి నడిపిస్తామన్న హామి కి కాంగ్రెస్ ప్రభుత్వం క్8వారి వరకు కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు కార్యకర్తలు, చైర్మన్లు , మాజీ సర్పంచ్లు ,మాజీ ఎంపీటీసీ లు ,మహిళా నాయకురాలు , సీనియర్ నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా చేవెళ్ల నియోజక మహిళలు భారీ సంఖ్య లో పాల్గొని కేటీఆర్ వ్యాఖ్యలకు నిరసన తెలిపారు.

## బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.**




కాగజ్ నగర్ **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** కాగజ్ నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ కూడలి నుండి మార్కెట్ మీదుగా బంగ్లాదేశ్ లో హిందువులు మరియు మైనార్టీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. కాగజ్ నగర్ లోని పెద్ద మార్కెట్ మరియు చిన్న మార్కెట్లోని అన్ని షాపుల వారు బందు చేసి హిందూ ఐక్య వేదిక ఇచ్చిన బందు పిలుపు మేరకు సంపూర్ణంగా మద్దతు తెలిపారు.తదనంతరం సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులు, జైనులు మరియు క్రిస్టియన్లపై గత రెండు వారాలుగా దాడులు,అత్యాచారాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టాలని డిమాండ్ చేశారు.అవసరమైతే భారత ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని అన్నారు. ఈ నిరసన ర్యాలీలో భజరంగ్ దళ్ జిల్లా అధ్యక్షులు శివ గౌడ్, భాజపా పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, రఘు ఠాకూర్, దెబ్బటి శ్రీనివాస్, కాళిదాస్ మజుందార్, మనోహర్ గౌడ్, సమీర్ గుప్తా, రాజేందర్ జంజోడ్, ముత్తు అశోక్, సమీర్ గుప్తా పెద్ద ఎత్తున యువత, పట్టణ వాసులు పాల్గొన్నారు.


## వెలుగు స్టాప్ రిపోర్టర్ మాసాదే సంతోష్ కుటుంబాన్ని పరామర్శించిన..

**ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ అజ్మీర శ్యాం నాయక్.....**



ఆసిఫాబాద్ **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** బి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వెలుగు స్టాఫ్ రిపోర్టర్ సంతోష్ గారి తండ్రి మసాదే బాపు గత కొద్ది రోజుల క్రితం స్వర్గస్థులు కాగా విషయం తెలుసుకున్న ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ శుక్రవారం రోజు వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు అలాగే వారికీ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమం లో వారి వెంట స్థానిక నాయకులు నిజాం, బాళేశ్,రెబ్బాన మండల మాజీ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం సోమయ్య, జక్కన్నా,గడల సత్తన్నా, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుబి.

## ఆర్ ఆర్ ప్యాకేజీ లో సగానికి పైగా కుటుంబాల పేర్లు తిరస్కరణ కు అధికారుల కారణం



వి.ఆర్.పురం, **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** ఆర్ ఆర్ ప్యాకేజీ లో సగానికి పైగా తిరస్కరణ కు అధికారుల కారణమని పెదమట్టపల్లి రామారావు అన్నారు. శుక్రవారం పెదమట్టపల్లి పరిధిలో ఆర్ఆర్ ప్యాకేజ్ సర్వేలో తిరస్కరణకు గురైన కుటుంబాల తో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల సమస్యలు వర్ణనాతీతమని రాష్ట్రానికి పోలవరం చేసే మేలేమో గాని పోలవరం వల్ల నష్టపోయే గ్రామాల ప్రజలకు మాత్రం తీరని కష్టాలు వెంటాడుతున్నాయన్నారు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల కోసం చేసిన సర్వేలు నామమాత్రంగానే జరుగుతున్నాయి జరిగిన సర్వేలలో సగానికి పైగా అధికారులు రిజెక్ట్ అయినట్లు తెలుపుతున్నారని పెద్దమట్టపల్లి పంచాయతీ లబ్దిదారులు ఆవేదన చెందుతున్నారని. సర్వే పూర్తయింది అంతా సాఫీగా జరుగుతుందని సంబరపడే లోపే అధికారులు నుండి ఇచ్చిన సమాచారం మొత్తం 479 కుటుంబాలు సరే జరపగా అందులో సుమారు 264 కుటుంబాలు జాబితా తిరస్కరణకు గురైనట్లు అధికారులు చెప్పారని పోలవరం ప్రాజెక్టు వల్ల సర్వం త్యాగం చేసే మాకు అధికారులు నిర్లక్ష్యమా ? అని ఆయన మండిపడ్డారు. ఈ విషయమై గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని. సంబంధిత శాఖ అధికారులు మరొకసారి దరువుగా పరిశీలించి ఆ గ్రామానికి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమట్టపల్లి సర్పంచ్ పిట్ట రామారావు, సత్యనారాయణ ,లక్ష్మణ్ రామారావు, కోటం జయరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు పొన్నూరు మండలం, పట్టణంలో విద్యుత్తు నిలిపివేత.



పొన్నూరు ఆగస్టు 16 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణ, మండల పరిధిలో రేపు శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పట్టణ, రూరల్ ఏఈ లు వెంకటనారాయణ, వెంకయ్య శుక్రవారం సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్తు లైన్లు మరమ్మత్తులు నేపథ్యంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు వారు తెలిపారు. పొన్నూరు మండలంలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

## బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలకు నిరసనగా హిందూఐక్యవేదిక తలపెట్టిన బంద్ ని పాటించండి...

- ప్రజలకు కందుల సంధ్యారాణి అభ్యర్థన...



రామగుండం ఆగస్టు 16 జనం రిపోర్టర్ :ప్రపంచ దేశాలలో సంఘటన ఏదైనా హిందూ మైనారిటీ ల హత్యలు సాధారణం అయిపోయాయి. ఒకప్పుడు భారత్ లో గుళ్ళు పగలగొట్టి, తగలబెట్టి హిందువులను ఊచకోత కోసినట్టే ఇప్పుడు బంగ్లాదేశ్ లో హిందువులపై మారణకాండ జరుగుతుంది. అసలు అక్కడ గొడవలకు కారణాలకు హిందువులకు సంబంధం లేకపోయినా అవకాశం వచ్చినప్పుడల్లా హిందువుల మీద దాడులు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. ప్రపంచ దేశాలలో ఉన్న హిందువులు నిరసనలు చేస్తున్న సందర్భంగా రామగుండం నియోజకవర్గం లో 17వ. తారీఖున హిందూ ఐక్యవేదిక బంద్ కి పిలుపునిచ్చాయి. దీనికి బీజేపీ పూర్తి మద్దతు తెలుపుతున్నది. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా అన్ని ప్రాంతాలలో బంద్ ని పాటించి ,ప్రమాద తీవ్రతను తెలియజేసేలా నిరసన వ్యక్తం చేయాలి అని వ్యాపారస్తులకు, పాఠశాలలకు, ప్రజలకు. భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి కందుల సంధ్యారాణి విజ్ఞప్తి చేశారు.

# దేవాలయాల పునర్నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

పిన్నంచర్ల లో అభయాంజనేయ స్వామి దేవాలయ పున: నిర్మాణానికి మక్తల్ ఎమ్మెల్యే భూమి పూజ



ఆత్మకూర్ (వనపర్తి జిల్లా) ఆగస్టు 16 జనం రిపోర్టర్ : రాష్ట్రంలో దేవాలయాల పుణ్య నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం ఆయన వనపర్తి జిల్లాలోని ఆత్మకూరు మండలం పిన్నంచెర్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ పెద్ద చంద్రశేఖర్ రెడ్డి టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరాజ్ గౌడ్ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ హైకోర్టు సీనియర్ న్యాయవాది దేశాయి ప్రకాష్ రెడ్డి లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ ఐక్యమత్యంగా దేవాలయ నిర్మాణానికి పూను కోవడం అభినందనీయమని అన్నారు. దేవాలయ నిర్మాణాలకు ఎండోమెంట్ నుండి ఆర్థిక సహకారాలు అందుతాయని ఆయన సందర్భంగా అన్నారు. గ్రామంలో నిర్మించే అభయాంజనేయ స్వామి దేవాలయానికి ఎండోమెంట్ నుండి 4 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. గ్రామ ప్రజలు 10 లక్షల విరాళాలు సేకరించి దేవాలయ పున్న నిర్మాణానికి నడుము కట్టడం అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంత అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. దేవాలయ నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ మహిళా మండలి అధ్యక్షురాలు విజయలక్ష్మి ఆత్మకూరు మండల్ నాయకులు రామలక్ష్మారెడ్డి మక్తల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజ్ యాదవ్ పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు మచ్చేందర్ గౌడ్ ఎక్కువ మాట్లాడుతున్నారు అడ్వకేట్ వాసారెడ్డి అరుణ్ కుమార్ మణి వర్ధన్ రెడ్డి గ్రామ అధ్యక్షులు హుజూర్ రాములు మాజీ డైరెక్టర్ నారాయణరెడ్డి బంగారు భాస్కర్ శ్రీనివాస్ గుప్తా రాజన్న విష్ణు శ్రీనివాస్ రెడ్డి సత్యన్నా రాజు ఆంజనేయులు మన్మోహన్ జగన్మోహన్ శ్రీను బాలకృష్ణారెడ్డి మోహన్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉదయ భాస్కర్ గారి సహకారంతో పేదలకు భోజనం పంపిణీ



పొదిలి ఆగస్టు 16 జనం రిపోర్టర్ : దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం పండుగ సందర్భంగా శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు చంద్రశేఖర్ గారి కుమారుడు శ్రీ ఉదయ భాస్కర్ గారి సహకారంతో ఈరోజు పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ లో నివసిస్తున్న 70 మంది నిరుపేదలకు మంచి భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు చంద్రశేఖర్ గారు స్వయంగా వచ్చి తన చేతుల మీదుగా భోజనాన్ని పంపిణీ చేయడం జరిగింది దీని సందర్భంగా ఫౌండర్ నరసింహారావు మాట్లాడుతూ మనమందరం సంవత్సరానికి ఒకసారి అయినా సరే మనలో ఉన్నంత లో పేదలకు అందువడం మంచిదని వీళ్ళు కానిచో ఇటువంటి పండగ సందర్భంగా నైనా పేదలను గుర్తు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు అందరూ పాల్గొనడం జరిగింది

## యువ నాయకుడీ ఆధ్వర్యంలో 78,వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు,,





రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఆగస్టు 16 జనం రిపోర్టర్ : 78,వ స్వతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా మద్దూరి శివ శంకర్, రాధా కృష్ణ గౌడ్ ల గృహ సముదాయమున జరిగిన వేడుకల్లో పిల్లల పట్ల ఆప్యాయత కలిగి గౌతమ్ మోడల్ స్కూల్ బాల బాలికల ను, మేనేజ్మెంట్ వారిని అతిథులు గా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు జలజ, తిలక్, ప్రసంగిస్తూ పిల్లలకు సమాజంలో వారి పాత్ర, తద్వారా దేశం ఔన్నత్యం ను ఎలా కాపాడాలి అనే విషయాలు తెలియజేసినారు. అలానే ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా పోటీ చేయుచున్న మద్దూరి సాయి నితిన్ గౌడ్, పిల్లలందరికి బహుమతులు ఇచ్చి వారిని సంతృప్తిపరిచినారు. ఈ కార్యక్రమంలో శివ శంకర్, రాధా కృష్ణ, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అభ్యర్థి మద్దూరి సాయి నితిన్ గౌడ్, వేణుగోపాల్, రాంగోపాల్, దిక్షిత్ గౌడ్, మరియు తిలక్ చౌదరి, ఎల్. ఎన్. చౌదరి, కరుణాకర్, శేషాద్రి, అంతిరెడ్డి గారు, అవాసా రవి, చెన్నారెడ్డి,ఉదయ్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. యువ నాయకుడు నితిన్, ముఖ్యంగా గౌతమ్ మోడల్ స్కూల్ మానేజ్మెంట్ మరియు స్టాఫ్ అందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు..

# షాబాద్ మండలం లో కాంగ్రెస్ పార్టీ నాయకుల భారీ ర్యాలీ కె టీ ఆర్ దిష్టి బొమ్మ దహనం

పేద మధ్య తరగతి మహిళాభివృద్ధిని ఓర్వలేని కేటిఆర్ వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలి..!!

నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య..!!



వికారాబాద్ జిల్లా ఆగస్టు 16 జనం రిపోర్టర్ : ఉచిత ప్రయాణ సౌకర్యం ద్వారా ప్రయాణించే మహిళలు, అల్లికలకు, రికార్డింగ్ డ్యాన్స్ లకు ఉపయ్9జిస్తున్నారని కేటీఆర్ చేసిన దిగజారుడు వ్యాఖ్యలు తెలంగాణ, మహిళ ల పట్ల, ముఖ్య పెద మధ్య తరగతి మహిళల పట్ల కేటీఆర్ కి ఉన్న చిన్న చూపుని , బూజుపట్టిన దొరల పెత్తందారీ తనాన్నీ తెలియ చేస్తుందని, ఇటువంటి వ్యాఖ్యలను నేటి నాగరిక ప్రపంచంలో లో ముఖ్యం గా మహిళ ల ఆత్మ గౌరవం పట్ల చిత్తశుద్ధితో పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వం క్షమించదు అని నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య మరియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి కేటీఆర్ ను, అతని వ్యాఖ్యలను ఖండించని బి ఆర్ ఎస్ పార్టీ ని హెచ్చరించారు. మహిళలు ఉచిత బస్ వినియోగించుకొని, రోజు వారీ, కూలి పనులకు, చిన్న, చిన్న వ్యాపారాలను పల్లెల నుంచి వచ్చి పట్టణాలలో చేసుకొని ఆర్థిక స్వావలంబన ను పొందుతున్నారని, ఈ మాత్రం ఇంగిత జ్ఞానం లేని కేటీఆర్, తన అహంకార పూరిత, గడీ ల పాలన అనుభవంతో, అటువంటి పెద, దిగువ మధ్య తరగతి మహిళ ల ఆత్మ గౌరవాన్ని కించ పరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను, నేడు తెలంగాణా, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు, యావత్ నాగరిక సమాజం ఖండిస్తుందని తెలిపారు ఇప్పటికైనా టీఆర్ఎస్ అగ్ర నాయకత్వం సిగ్గుపడి, కేటీఆర్ తో తెలంగాణ మహిళా లోకానికి బేషరతు క్షమాపణ చెప్పాలని మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్యడిమాండ్ చేశారు. అందులో భాగంగా కేటీఆర్ డిస్టి బొమ్మ ను తగలబెట్టి, కేటీఆర్, మరియు బి ఆర్ ఎస్ అహంకారాన్ని ఖండించిన ప్రజల ను, పార్టీ శ్రేణులకు ఆయన తన సంఘీభావం తెలిపారు. పదేళ్ల దొరల పాలనను అంతం చేసి, ప్రజా పాలన తెచ్చుకున్నారన్న అక్కసు తోనే, పేదలు, ముఖ్యంగా మహిళ లను అవకాశం వచ్చినప్పుడల్లా, బి ఆర్ ఎస్ పార్టీ దిగజారుడు వ్యాఖ్యలను చేసి తమ మానసిక మండ బుద్ధి ని చాటుకుంటుందని తెలిపారు, ఎవరెన్ని తప్పుడు , దిగా జారుడు వ్యాఖ్యలు చేసినా తెలంగాణా మహిళా లోకాన్ని అభివృద్ధి పథం లోకి నడిపిస్తామన్న హామి కి కాంగ్రెస్ ప్రభుత్వం క్8వారి వరకు కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమం లో స్థానిక సీనియర్ నాయకులు, బి బ్లాక్ అధ్యక్షుడు పోలీస్ మధుసూదన్ రెడ్డి రాష్ట్రయూత్ కాంగ్రెస్ కార్యదర్శి గణం పురం ప్రసాద్ కుమార్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు సామ వెంకట్ రెడ్డి, కొండల్ యాదవ్, వట్టిమీనపల్లి మాజీ సర్పంచి ప్రభాకర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు ప్రభావతి ఆనందం, మండల ఉపాధ్యక్షుడు మీనాపల్లి శివ ప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు తలారిశేఖర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామకృష్ణ, బిసి సెల్ అధ్యక్షుడు మధుసూదన్, మాజీ సర్పంచులు, అర్కతల వద్దే రాములు, నాయకులు ,మాజీ ఎంపీటీసీ, చిట్టి గిద్ద, ఏ క్యాల్, తలారి యాదయ్య, అర్కతల మాజీ ఉపసర్పంచ్ సంగారెడ్డి, సీనియర్ నాయకులు ఎత్రాజ్పల్లి నరసింహారెడ్డి, దాతాపూర్ బాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చిట్టి గిద్ద బందయా గౌడ్, గుబ్బెడి పత్య పూర్ మహమ్మద్ ఇసుఫ్, తెలుగు వసంత్, శ్యామ్, సదానందం, సునీల్ నాయక్, యావపూర్,లక్ష్మణ్, నాగిరెడ్డిపల్లి వెంకటేష్,మాదారం మల్లేశం, కడిచర్లా,మల్కయ్య, పులుమామిడి గ్రామ కమిటీ అధ్యక్షుడు పుల్ల గుర్లప్రభాకర్ రెడ్డి,దాన నర్సింలు, పడమటి గోపాల్ రెడ్డి, తెలుగు శ్రీనివాస్, మండలమహిళలు కార్యదర్శి పండ్ల మంజుల, జ్యోతి, నాగమణి, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్య లో పాల్గొని కేటీఆర్ వ్యాఖ్యలకు నిరసన తెలిపారు.

## విద్యార్థుల అభ్యున్నతికి ప్రిన్సిపాల్ బ్రాహ్మణేశ్వరమ్మ కృషి అభినందనీయం



చింతలపూడి ఆగస్టు 16 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా నాగిరెడ్డిగూడెం బాలికల గురుకుల పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికి ప్రిన్సిపాల్ ఎం. బ్రాహ్మణేశ్వరమ్మ చేస్తున్న కృషి అభినందనీయమని పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ జి. నాగరాజు కొనియాడారు. స్థానిక పాఠశాలలో నిర్వహించిన నూతన కమిటీ సమావేశంలో పాఠశాలలో గత సంవత్సరం పదోతరగతి లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ట్రిబుల్ ఐటీలో పదిమంది విద్యార్థులు సీట్లు సాధించే విధంగా కృషి చేసినందుకు కమిటీ సభ్యులు ప్రిన్సిపాల్ బ్రాహ్మణేశ్వరి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయుల సహకారంతో తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు విద్యార్థులకు అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడమే తమ లక్ష్యమన్నారు. పాఠశాలలో అభివృద్ధి కి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.లక్ష్మీకుమారి, ఝాన్సీ, వైస్ చైర్మన్ లలిత, కమిటీ సభ్యులు లక్ష్మీ నారాయణ, పరమేష్, సతీష్, లావణ్య, రమాదేవి, నాగేశ్వరి, పావని, ప్రశాంతి, శిరీష, సుస్మిత, శివ, నాగేశ్వరమ్మ తదితరులు ఉన్నారు.

## ఎస్ఐ కు శుభాకాంక్షలు తెలిపిన ఐక్యవేదిక నాయకులు




వేటపాలెం ఆగస్టు 16 జనం రిపోర్టర్ : వేటపాలెం ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎం వెంకటేశ్వర్లు ను శుక్రవారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక సభ్యులు శుభాకాంక్షలు తెలిపి పూలమాలవేసి దృశ్యాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ అండ్ మైనారిటీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు మాట్లాడుతూ మీసాల వెంకటేశ్వర్లు గతంలో కొరిశపాడు, అద్దంకి, చీరాల వన్ టౌన్ స్టేషన్లో పనిచేసి ప్రజల నుండి మంచి మన్ననలను పొందారన్నారు. గతంలో మాదిరిగానే వేటపాలెంలో బాధ్యతలు సక్రమంగా నిర్వహించి ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంటారన్నారు. మంచి అధికారులను ప్రజలు మంచి కార్యక్రమాలకు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, విస్సర్ల వెంకట సుబ్బారావు, కొణిదెల విజయ్ కుమార్, జగన్నాథం యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ కలయికతో బాయ్స్ హై స్కూల్ గర్ల్స్ హై స్కూల్, విద్యా కమిటీ నెంబర్లు



నార్వల, ఆగస్టు 16 జనం రిపోర్టర్ : ఎన్నికల్లో, బలపరచునున్న స్కూల్ తల్లిదండ్రులు రేపు నార్వల బాయ్స్ హైస్కూల్ మరియు నార్వల గర్ల్స్ హైస్కూల్ నందు ఉదయం 8:30గంటలకు జరగబోవు విద్యా కమిటీ ఎన్నికలలో ఆయా పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల తల్లి తండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని తెలుగుదేశం పార్టీ తరపున ఆకుల కుటుంబ సభ్యులు బలపరిచిన విద్యా కమిటీ మెంబర్లను మరియు విద్యా కమిటీ చైర్మన్ లను ఓటు వేసి వేయించి గెలిపించ పార్ధన ఇట్లు ఆకులఆంజనేయులు ఆకుల ప్రసాద్ ఆకుల విజయ్ కుమార్(బాబు)

## భూత్పూర్ లెఫ్ట్ కెనాల్ ను పరిశీలించిన నీటిపారుదల శాఖ అధికారులు



అమరచింత ఆగస్టు 16 జనం రిపోర్టర్ : భూత్పూర్ లెఫ్ట్ కెనాల్ ను నీటిపారుదల శాఖ అధికారులు డి ఈ సతీష్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. మక్తల్ నియోజకవర్గం లోని మక్తల్ మండలం భూత్పూర్ రిజర్వాయర్ కెనాల్ నుండి అమరశిత పెద్ద చెరువుకు నీటిని త్వరితగతిన తరలించాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశించిన నేపథ్యంలో కెనాల్ పొడువునా అధికారులు నీటి సరఫరాను పరిశీలించారు. కెనాల్ లోన ఉన్నటువంటి సమస్యలను అధిగమించి చెరువుకు నీళ్లు త్వరగా చేరేందుకు ప్రయత్నిస్తామని అధికారులు తెలిపారు. కాలువలో అక్కడక్కడ కొన్ని అడ్డంకులు ఉన్నాయని వాటిని తొలగించి రిజర్వాయర్ నుండి నీటి ఒత్తిడిని పెంచి అమరచింత పిన్నంచెర్ల చెరువులకు నీళ్లు చేరేటట్టు చేస్తామని అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ యు ఖాన్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి పెద్ద చెరువు రాయకట్టు అధ్యక్షులు పోసిరి గారి విష్ణు రైతులు పాల్గొన్నారు.

## అక్క,చెల్లెమ్మలను కించపరిచే ఉద్దేశం కేటీఆర్ కు లేదు..

వాంకిడి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు , మాజీ జెడ్పిటిసి డాక్టర్ అజయ్ కుమార్.....



వాంకిడి ఆగస్టు 16 జనం రిపోర్టర్ : అక్క చెల్లెమ్మలను కించపరిచే ఉద్దేశం కేటీఆర్ కు లేదని వాంకిడి మండల బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి డాక్టర్ అజయ్ కుమార్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న పార్టీ సమావేశంలో యాతా లాపంగా అన్న మాటలను వక్రీకరించి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారని, మండిపడ్డారు, బి ఆర్ ఎస్ ప్రభుత్వం అక్క చెల్లెమ్మల కోసం ఎన్నెన్నో సంక్షేమ పథకాలను తెచ్చిందని గుర్తు చేశారు, రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మహిళల ప్రయాణానికి బస్సుల సంఖ్యను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

## అక్సా మస్జిద్ నూతన కమిటీ నియామకం



చొప్పదండి ఆగస్టు 16 జనం రిపోర్టర్ : చొప్పదండి పట్టణంలోని అక్సా మస్జిద్ యందు కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. కమిటీ ప్రెసిడెంట్ గా ఎండి సాదుల్లా,వైస్ ప్రెసిడెంట్ గా ఎండి అజ్గర్ అలీ, ఎండి అహ్మద్ హుస్సేన్,ఎండి వలి మొహమ్మద్ లు, జనరల్ సెక్రెటరీగా ఎండి ముస్తఫా,ఎండి షంషుద్దీన్, ఎండి ఫయాజ్ ఎండి ఉబేద్ లు, క్యాషియర్ గా ఎం ఏ జలీల్,ఎండి నాజర్ మరియు పలువురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## రేషన్ కార్డు, తో సంబంధం లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

-భూమి లేని రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి రైతు భరోసా పథకం వర్తింప చేయాలి

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ




అమరచింత ఆగస్టు 16 జనం రిపోర్టర్ : మక్తల్ నియోజకవర్గం కేంద్రం లో నారాయణపేట జిల్లా సిపిఐ పార్టీ నిర్మాణ కౌన్సిల్ సమావేశం శుక్రవారం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం బాల నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ రేషన్ కార్డు లేకున్నా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాల్సిందేనని ఆయన అన్నారు, గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన ధరణి సమస్య భూ సమస్యలకు నిలయం మారిందన్నారు, భూ రికార్డులు రెవెన్యూ తప్పిదాల వలన ఆధార్ కార్డు రేషన్ కార్డు, గత ప్రభుత్వం ఇవ్వలేక రేషన్ కార్డు కానీ ఆధార్ కార్డు లింకు చేసుకోకపోవడం జరిగిందని అన్నారు, అందుకు మీరు రైతులను ఇబ్బంది పెట్టకుండా అందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని అదేవిధంగా వెంటనే రుణాలు కూడా ఇప్పించే విధంగా జారీ చేయాలి, బ్యాంకు అధికారులు ఊరుకోనాడు చిట్టిలు పెట్టి ఆరోగ్య రావాలి లేకుంటే రుణమాఫీ చేయమని బెదిరింపులో కూడా గురి చేస్తున్నారు, బ్యాంకు అధికారులు కూడా సహకరించే విధంగా తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి స్పందించి రైతులందరికీ మొదటి విడత నుంచి మూడో విడత వరకు ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు లేకున్నా అందరికీ రైతు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని అట్లాగే రైతులకు రైతు భరోసా కూడా సెప్టెంబర్ నెలలో ఇచ్చే విధంగా చూడాలని అవిధే విధంగా భూమిలేని రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలను కూడా వర్తింపచేయాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేస్తున్నాము,రైతులకు గిట్టుబాటు ధర కూడా కల్పించే విధంగా డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో నారాయణపేట సిపిఐ జిల్లా కార్యదర్శి, సిహెచ్ కొండన్న, సిపిఐ జిల్లా సమితి సభ్యులు శ్రీనివాస్ సంతోష్ వెంకటేష్ నాగరాజు నర్సింలు శివ సి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేసిన కోదండరాం, అలీ ఖాన్..!!

-ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్ మన్సూర్ అలీ ఖాన్..!!

-ఎమ్మెల్సీ కోదండరాంకు శుభాకాంక్షలు తెలిపిన టీజీ శ్రీనివాస్, శ్యాంసుందర్..!!



వికారాబాద్ జిల్లా ఆగస్టు 16 జనం రిపోర్టర్ : తెలంగాణ జనసమితి అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం, సియాసత్‌లో న్యూస్ ఎడిటర్ అమీర్ అలీ ఖాన్‌లు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా ఎన్నికైన కోదండరాం, అలీ ఖాన్‌లతో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా, ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్సీ కావడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ కావడంతో తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఎమ్మెల్సీ తనకు పదవి కాదని.. సేవ అని పేర్కొన్నారు. అమరుల ఆకాంక్షలు నెరవేర్చడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. అందరం కలిసి పని చేయడం ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. తనకు చేతనైన కాడికి ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చేందుకు పని చేస్తానని అన్నారు ప్రొఫెసర్ కోదండరాం. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కు చెందిన సీఎస్ఆర్ ఉర్దూ సీనియర్ జర్నలిస్ట్ మన్సూర్ అలీ ఖాన్ ఆనందం వ్యక్తం చేస్తూ ఎడిటర్ అలీ ఖాన్ కు ఎమ్మెల్సీ పదవి గవర్నర్ కోటా కింద ప్రభుత్వం కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సమాజ హితం కోసం అక్షర ఉద్యమం చేపడుతున్న అమీర్ అలీ ఖాన్ కు ఈ పదవి రావడం అభినందనీయమని కొనియాడారు. అదేవిధంగా విద్యావంతుల వేదిక సీనియర్ నేత డిజి శ్రీనివాస్ అదే విధంగా మొగిలిగిద్ద సామాజిక సేవకుడు శ్యాంసుందర్ కూడా ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారం చేయడం పట్ల హర్షం ప్రకటించి శుభాభినందనలు తెలిపారు..

# ఘనంగా కాకినాడ జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర పుట్టినరోజు వేడుకలు

## ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా ,జగ్గంపేట, **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతుల(దివ్యాంగుల) అధ్యక్షులు మండపాక అప్పన్న దొర పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ,జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి దంపతులు,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు.ప్రముఖ పారిశ్రామిక కర్రి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు ,శాలువాలతో ఘనంగా సత్కరించి వేద పండితుల ఆశీర్వాదం అందించారు.అప్పన్న దొరకి నియోజవర్గం ప్రముఖులు, తెలుగుదేశం, జనసేన,బిజెపి నేతలు,జర్నలిస్ట్ మిత్రులు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, దేవరపల్లి మూర్తి,కొత్త కొండబాబు,అనుకుల శ్రీకాంత్, బుర్రి సత్తిబాబు,దాపర్తి సీతారామయ్య,రేఖా బుల్లిరాజు,వేములకొండ జోగారావు, బొద్దిరెడ్డి సుబ్బారావు,సర్పంచ్ బచ్చల నాగరత్నం సుధీర్,పీలా మహేష్,రాయి సాయి,బద్ది సురేష్, బొడ్డేటి సుమన్, నాగం వెంకటపతి, తుమ్మల కిషోర్, ఆనంద్,హరి గోపాల్, మోరుకుర్తి రాజు,వైభోగుల శ్రీనివాస్ యాదవ్,ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేరుగా ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



బుట్టాయిగూడెం **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం అచ్చయ్యపాలెంపాలెం గ్రామంలో సందర్శించి అక్కడి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే అన్నీ వేళలా ప్రజలతో మమేకం అయ్యే మన యంగ్ డైనమిక్ యంగ్ ఏజెన్సీ టైగర్ పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ..అచ్చియ్యపాలెం గ్రామాన్ని సందర్శించారు. అక్కడ గ్రామంలో గల సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామంలో గల ముఖ్యమైన సమస్యలలో వాటర్ ట్యాంక్, ఇళ్ల నిర్మాణాలు మరియు తదితర సమస్యలను లెటర్ రూపంలో ఆఫీస్ కి వచ్చి ఇవ్వగలగినట్లయితే... వెంటనే ఆ సమస్యలను పరిస్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అయిన పొడియం సూర్యచంద్రం కుటుంబాన్ని స్నేహపూర్వకంగా కలిశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



అమరచింత **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** వనపర్తి జిల్లా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరచింత మునిసిపాలిటీ చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ అన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పదో వార్డులో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కాలనీలో ప్రజలు నిలువ నీటిని ఉంచుకోరాదని సూచించారు. ఇళ్లల్లో టెంకాయ చిప్పలు టైర్లలో నిలువ నీరు లేకుండా చూసుకోవాలని కోరారు. తాగునీటి హౌజ్ లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి లక్ష్మయ్య మునిసిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,**ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** నందిగామ పట్టణంలో నేడు నూతనంగా ప్రారంభించిన అన్న క్యాంటీన్లో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నేతలతో కలిసి భోజనాన్ని వడ్డించిన మాజీ మంత్రి ఉమ అనంతరం పేదలతో కలిసి అన్న క్యాంటీన్లో భోజనం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.కామెంట్స్:-పేద, మధ్య తరగతి ప్రజల ఆకలి తీర్చేందుకు చంద్రబాబు గుడివాడలో అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించారు.నాణ్యమైన రుచికరమైన శుభ్రమైన ఆహారాన్ని కేవలం ఐదు రూపాయలకే అందిస్తున్నారు.పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న అన్న ఎన్టీఆర్ సంకల్పంతో చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలో అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేశారు.గత తేదేపా ప్రభుత్వ హయాంలో 153 అన్నక్యాంటీన్లు రాష్ట్రవ్యాప్తంగా 4 కోట్ల 53 లక్షల మంది ఆకలి తీర్చాయి.గత ఐదేళ్లలో జగన్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గంగా నందిగామ అన్న క్యాంటీన్ కు తాళాలు వేశారు. మంగళగిరిలో విధ్వంసం సృష్టించారు. అన్న కాంటీన్లను మూసివేసి మందు షాపులు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మార్చారు.నాడు గాంధీ సెంటర్లో అన్నం పెడుతుంటే మొండితోక సోదరులు అడ్డుకోవటానికి ఎన్నో కుట్రలు పన్నారు.అన్నదానం చేయడానికి హైకోర్టుకు వెళ్లి ఆదేశాలు తెచ్చుకోవలసిన పరిస్థితి కల్పించారు.నేడు రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు 100 అన్న క్యాంటీన్లను ప్రారంభించారు.వివిధ పనుల మీద నందిగామకు వచ్చే ప్రజల ఆకలిని ఈ అన్నా క్యాంటీన్ తీరుస్తుంది.బయట వంద రూపాయలకు దొరికే భోజనం కేవలం ఐదు రూపాయలకే అందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అల్పాహారం మధ్యాహ్నం భోజనం రాత్రి డిన్నర్ సహా ఐదు రూపాయలకే అందిస్తూ లక్షలాదిమంది కడుపులు నింపే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేపట్టింది.

# కాళీపట్నం జాతీయ రహదారి వెంబడి డ్రైయిన్ నిర్మాణానికి ఏర్పాట్లు.

## కాళీపట్నం లో జాతీయ రహదారి పరిశీలిస్తున్న తహశీల్దార్, ఇతర అధికారులు



మొగల్తూరు,**ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** కాళీపట్నం తూర్పు పంచాయతీ పరిధిలో జాతీయ రహదారిపై ప్రవహిస్తున్న మురుగునీరు, వర్షం ముంపు నీటి సమస్యల పరిష్కారినికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తహశీల్దార్ సిహెచ్ విద్యాపతి తెలిపారు. శుక్రవారం ఆగ్రామ రైతులు, పెద్దలతో ఆయన సమావేశం నిర్వహించారు. 216 జాతీయ రహదారి నిర్మాణంలో తలెత్తిన లోపాలు కారణంగా మురుగు బోదె నుండి ప్రవహించాల్సిన మురుగునీటితో పాటు వర్షం నీరు జాతీయ రహదారిపై ప్రవహించ దంతో ప్రయాణీకులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆగ్రామస్థులు. రైతులు జిల్లా కలెక్టర్కి ఫిర్యాదు చేయ డంతో ఆమె ఆదేశాల మేరకు తహశీల్దార్ విద్యాపతి, ఎనోచ్ అధికారులు గ్రామంలో పర్యటించి రైతులు, గ్రామస్తు లతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రైతులు, గ్రామస్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్వరలో సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈసమావేశంలో సర్పంచ్ మేడిద సౌజన్య ప్రభాకర్ ఎంపీటీసీ త ణుకుల శ్రీ వెంకట దుర్గ, మేడిద బాబ్జి కవురు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణంలో ఉన్న పెద్దపల్లి - కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన పెద్దపల్లి ఎమ్మెల్యే .చింతకుంట విజయరమణ రావు.....



రామగుండం **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** పెద్దపల్లి - కునారం రైల్వే బ్రిడ్జి పనులు ఆగిపోవడంతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో, ఆర్డీవో, తహసీల్దార్ తో , సంబంధిత కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి నిర్మాణంలో ఉన్న పై ఓవర్ బ్రిడ్జిని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు . పెద్దపల్లి - కూనారం రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులు జాప్యం జరుగుతుందని సంబంధిత కాంట్రాక్టర్ తో , గుత్తెదారులతో మాట్లాడి బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాంట్రాక్టర్ కు తెలిపారు. పెద్దపల్లి కూనారం బ్రిడ్జి పూర్తయితే జమ్మికుంట, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, మహాముత్తారం మండలాలకు ప్రధాన రహదారిగా మారుతుందని, నిత్యం ప్రజలు పెద్దపల్లి వస్తు వెళ్తుంటారని రైల్వే గేటు వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, త్వరితగతిన బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని వారు కోరారు. సంబంధిత కాంట్రాక్టర్ నిధులు లేక బ్రిడ్జీ నిర్మాణంలో జాప్యం జరుగుతుందని తమ దృష్టికి తీసుకు వచ్చారని, దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,



ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి బ్రిడ్జ్ పనులకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే దానికి సంబంధించిన భూ సేకరణ గురించి జిల్లా కలెక్టర్ తో బ్రిడ్జ్ నిర్మాణ స్థలంలోనే మాట్లాడి త్వరగా కార్యాచరణ చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని, శ్రీరాంపూర్ వైపుగా 28 స్లాబ్ లు, 150 మీటర్ల అప్రోచ్, పెద్దపల్లి వైపుగా 18 స్లాబ్ లు, 145 మీటర్ల అప్రోచ్ తో పనులు జరుగుతున్నాయని తెలిపారు. పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ ప్రక్రియ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని, కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, వచ్చే వానాకాలం నాటికి నాణ్యతతో కూడిన ఆర్.ఓ.బీ పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ అధికారులు, పెద్దపల్లి రెవిన్యూ డివిజన్ అధికారి గంగయ్య, పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్, ఆర్ బి ఈ.ఈ భావ్ సింగ్, సంబంధిత అధికారులు మరియు పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లతో పేదల కళ్లల్లో ఆనందం

## ప్రజాప్రభుత్వం హయాంలో క్యాంటీన్ల పునరుద్ధరణ ఎంతో సంతోషాన్నిస్తోంది: విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

## పేదలకు పట్టెడన్నం పెట్టే బృహత్తర కార్యక్రమమిది

## శాసనసభ్యులు గద్దె రామమోహన్, బొండా ఉమామహేశ్వరరావు, యలమంచిలి సుజనా చౌదరి

## పండగ వాతావరణంలో వేడుకగా అన్నా క్యాంటీన్ల ప్రారంభం



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడంతో పేదల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ముఖ్యమంత్రి గుడివాడలో అన్నా క్యాంటీన్ను ప్రారంభించగా.. శుక్రవారం జిల్లాలో అన్నా క్యాంటీన్ల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పటమట కోనేరు బసవయ్య చౌదరి జెడ్పీహెచ్ఎస్, బుడమేరు జంక్షన్, గాంధీనగర్, వన్ టౌన్ గాంధీ పార్కు వద్ద అన్నా క్యాంటీన్లను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, శాసనసభ్యులు గద్దె రామమోహన్, బొండా ఉమామహేశ్వరరావు, సుజానా చౌదరి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రూ. 5కే అల్పాహారాన్ని అందించే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. టోకెన్ కౌంటర్, డైనింగ్ ఏరియా తదితరాలను ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా వడ్డించారు. స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు చేసిన ఏర్పాట్లు, మరుగుదొడ్లు తదితరాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ముఖ్యమంత్రి గురువారం గుడివాడలో అన్నా క్యాంటీన్ను ప్రారంభించారని.. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా మరో 99 క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతోందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం పేదల క్షేమం, సంక్షేమానికి కృషిచేస్తోందని.. కేవలం 60 రోజుల్లోనే అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. 2014-19లో అన్నా క్యాంటీన్లను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని,ఆ తర్వాత ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ సొంత డబ్బుతో క్యాంటీన్లను నిర్వహించినట్లు ఎంపీ శివనాథ్ తెలిపారు.ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు: కలెక్టర్ డా. జి.సృజన కలెక్టర్ డా. జి.సృజన మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం 14 అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతోందని.. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 11 క్యాంటీన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అన్నా క్యాంటీన్లలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్లను ఏర్పాటుచేశామన్నారు. చేతులు శుభ్రం చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని.. మరుగుదొడ్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నా క్యాంటీన్ల నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ సృజన వెల్లడించారు.విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ పేదల కడుపు నింపే కార్యక్రమం అన్నా క్యాంటీన్లు అని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిబద్ధతతో కార్యక్రమాన్ని పునరుద్ధరించినట్లు తెలిపారు. పూటకు రూ. 5 అంటే.. నెలకు రూ. 450తోనే పేదల ఆకలిని తీర్చే బృహత్తర కార్యక్రమమని.. మంచి ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణంలో పేదలు భోజనం చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం శరవేగంగా అన్నా క్యాంటీన్లను ప్రారంభించారని.. ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు శాసనసభ్యులు రామమోహన్ పేర్కొన్నారు. ఈ రోజు ఇద్దరు చిన్నారులు తమ పుట్టిన రోజును పురస్కరించుకొని రూ. 50 వేలు చొప్పున చెక్ల ద్వారా అన్నా క్యాంటీన్లకు విరాళాలు అందించారని.. ఇలాగే ఎంతోమంది దాతలు ముందుకొస్తున్నారని తెలిపారు.కలకాలం కొనసాగాలి: శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేవలం రూ. 5కే కడుపునిండా భోజనం పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించిందని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో కలకాలం ఈ కార్యక్రమం కొనసాగాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఓ స్ఫూర్తిగా ప్రజలు ఈ మంచి కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడం ద్వారా ఎంతో సంతృప్తి సొంతమవుతుందని శాసనసభ్యులు ఉమామహేశ్వరావు పేర్కొన్నారు.బృహత్తర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి: శాసనసభ్యులు సుజనా చౌదరి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి మాట్లాడుతూ పేదల ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్ల నిర్వహణ బృహత్తర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పండగ వాతావరణంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్ల ప్రారంభోత్సవం జరగడం చాలా ఆనందాన్నిస్తోందని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి చాలా మంది విరాళాలు అందించేందుకు ముందుకొస్తున్నారని.. ఇది ఓ గొప్ప స్ఫూర్తికి తార్కాణమని శాసనసభ్యులు సుజనా చౌదరి పేర్కొన్నారు.అవసరమైన మౌలిక వసతుల కల్పన: వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో శుక్రారం 11 అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని.. ప్రతి క్యాంటీన్లోనూ అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యేకంగా ఇన్ఛార్జ్లను నియమించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్లు డా. ఎ.మహేష్, కేవీ సత్యవతి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు. (డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

# ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రజా సహకారం అవసరం: ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు



వేటపాలెం, **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రజా సహకారం అవసరమని వేటపాలెం ఎస్సై ఎం వెంకటేశ్వర్లు అన్నారు. వాహనదారులకు ఇబ్బంది కలిగే విధంగా పలువురు రోడ్డుపైనే పూల, పండ్ల వ్యాపారస్తులు తోపుడు బండ్లను ఏర్పాటు చేసుకొని రోడ్డు కు ఇరువైపులా అక్రమించడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందన్నారు. రోడ్డు పక్కనే పాత కూరగాయల మార్కెట్ తొలగించిన ప్రాంతంలో ఖాళీగా స్థలం ఉన్నప్పటికీ కొందరు రోడ్డుపైనే తోపుడు బండ్లు, మటన్ షాపులు పెట్టి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని, వెంటనే ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారంగా వ్యాపారస్తులు సహకరించాలని ఎస్సై కోరారు. ముఖ్యంగా సెంటర్ నుంచి బైపాస్ కు వెళ్లే దారిలో నిత్యం కళాశాల బస్సులు, హెవీ వెహికిల్స్, వివిధ గ్రామాలకు వెళ్ళేందుకు ప్రధానంగా ఈ రోడ్డు వినియోగించడం వల్ల రోడ్డుపై ఎలాంటి ఆక్రమణలు చేయవద్దని తెలిపారు. పరిస్థితి పునరావృతం ఐతే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు శామ్యూల్, కోటేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర పోషకాల యాజమాన్యం పై రైతులకు శిక్షణ.



పొన్నూరు **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు మండలం ములుకుదురు గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో లాం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాం అగ్రనమి శాస్త్రవేత్త డాక్టర్ ఎం. వెంకట్ రాములు వరిలో నత్రజని భాస్వరం ,పొటాష్ ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి పొన్నూరు ఏడిఏ రామకోటేశ్వరి అధ్యక్షత వహించారు. జింకు దుక్కిలో 20 కేజీలు ఒక ఎకరానికి వేసుకోవాలని శాస్త్రవేత్త వెంకట రాములు తెలిపారు. ముడి జింకు దుక్కిలో వేసుకోవడం కుదరకపోతే చిలేటెడ్ జింక్ పై పాటుగా రెండుసార్లు వారం రోజుల గ్యాప్ తో పిచికారి చేయాలని తెలిపారు.పొటాష్ ను దుక్కిలో, చిరుపొట్ట దశలో రెండు దఫాలుగా కలిపి 50 కేజీలు వాడుకోవాలని తెలిపారు. స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు వి. రామకోటేశ్వరి ములుకుదురు నండూరు, చింతలపూడి గ్రామాలలో నీ రైతులకు వరి బిపిటి 52 04 గ్రామీణ విత్తనోత్పత్తి పథకం లో భాగంగా మొదటి దఫా శిక్షణ కింద నారుమడి తయారీ, యాజమాన్యం, కలుపు నివారణ చర్యల గురించి తెలియజేశారు.జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఎం. రాజీవంసీ మాట్లాడుతూ ఎరువులు అవసరానికి మించి వాడరాదని అలా ఎక్కువ వాడినట్లయితే నేలలు చౌడువారతాయని తెలిపారు. ఎక్కువ బలం వాడితే ఎక్కువ దిగుబడి వచ్చేది ప్రస్తుత పరిస్థితిలో లేదని తెలియజేశారు.గ్రామం రైతు నాయకులు బొర్రు రామారావు మాట్లాడుతూ అందరూ రైతులు ఎరువులు సక్రమంగా వాడుకొని మంచి దిగుబడి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి దేగల వెంకటరామయ్య,చింతలపూడి, నండూరు, ములుకుదురు గ్రామ వ్యవసాయ నాయకులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న

## రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** రేపల్లెలో అంబేద్కర్ పార్క్ వద్ద అన్న క్యాంటీన్ ను స్థానిక నేతలు మరియు అధికారులతో కలిసి పునః ప్రారంభించిన రాష్ట్ర రెవెన్యూ , రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మాత్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది. మీరు కూడా ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మీ జన్మదినం లేదా పిల్లల జన్మదినం రోజున నలుగురికి అన్నదానం చేయండి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి పట్టిన అన్నం పెట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లను రద్దుచేసి పేద ప్రజల పొట్టలు కొట్టారు. అధికారం చేపట్టిన తొలి రోజే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 6 ఫైళ్ళపై తెలుసంతకం చేసి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారన్నారు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు స్కిల్ డెవలప్మెంట్ అన్నా క్యాంటీన్లు భూ సమస్యలు పరిష్కారం తదితర పథకాలపై సంతకాలు తీసేసిన ప్రతి పేదవాడు 15 రూపాయలకే ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం సాయంత్రం భోజనం చేయవచ్చునని నాణ్యమైన భోజనం అందజేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హ లా షారోన్ తాసిల్దార్ శ్రీనివాసరావు మున్సిపల్ కమిషనర్ డి.ఎస్.పి నాయకులు పంపాను మురళీధర్ పంతాన్ని సాయికుమార్ మాజీ ఎంపీపీ జ్యోతి మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ మున్సిపల్ సిబ్బంది టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా అన్న క్యాంటీన్ ప్రారంభించిన అనగాని సత్యప్రసాద్ అక్కడే భోజనం చేసారా రేపల్లె సురేష్ అన్న క్యాంటీన్ కు 25 వేల రూపాయల చెక్కును అందజేశారు



## అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల.

పొన్నూరు **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పట్టణంలో అన్న క్యాంటీన్ ను శుక్రవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కూటమి శ్రేణులతో కలిసి ప్రారంభించారు. తొలుత ప్రత్యేక పూజలు అనంతరం ప్రారంభించి మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీన్ పేదలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ జనసేన నేత వడ్డాణం మార్కండేయ బాబు పాల్గొన్నారు.

## నందిగామలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,**ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** నందిగామలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని). అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి.ఎంపీ కేశినేని శివనాథ్( చిన్ని) మాట్లాడుతూ చెప్పిన పనులన్నీ చేసే విధంగా ఉమ్మడి కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే దిశగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 100 రోజుల్లో అన్న క్యాంటీన్ ప్రారంభిస్తామని,చెప్పిన విధంగా 60 రోజులు దాటకముందే అన్నా క్యాంటీన్ ప్రారంభించారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.2014 నుంచి 2019 వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్ కు రూపకల్పన చేశారు.పేదవాడికి భోజనం పెట్టడమే చంద్రబాబు నాయుడు ఉద్దేశమని అలాంటి ఈ కార్యక్రమానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదవాడి మీద కోపంతో ఈ అన్న క్యాంటీన్ లను రద్దు చేశాయని తెలిపారు.



## గొల్లలగుంటలో పొలంబడి కార్యక్రమం.



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :**శాస్త్రీయ విధానం ద్వారా వరి నాట్లు వేస్తే దిగుబడి పెరుగుతుందని జిల్లా రైతు శిక్షణ కేంద్రం ఏ డి ఏ భ్రమరాంబ సూచించారు. గొల్లలగుంట గ్రామంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు పలు సూచనలు చేశారు. పొలం గట్లపై బంతి మొక్కలు నాటడం ద్వారా కొన్ని రకాల కీటకాల వ్యాప్తిని నివారించవచ్చునని సూచించారు. వరి పంటకు రసాయన ఎరువులు పురుగు మందులు వేసి పండించడంతో వాటి అవశేషాలు పంట ఉత్పత్తుల్లో ఉండి వాటిని తిన్న ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అందువల్ల ప్రభుత్వం సేంద్రియ సాగును చేపట్టాలని సూచిస్తుందని మండల వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్ రైతులుకు తెలియజేశారు. రైతులు బీజామృతము లేదా సూడోమోనాస్తో తో విత్తన శుద్ధి చేసుకోవాలని, నాట్లకు ముందు నారును బీజామృతము లేదా సూడోమోనాస్ తో శుద్ధి చేస్తే తెగుళ్ల ఉధృతి తగ్గి దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లలగుంట వ్యవసాయ సహాయ సహాయకులు డి రఘు మరియు రైతులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న.

### రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు రామ్ గోపాల్ గౌడ్.



పొన్నూరు **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పెదకాకాని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కీర్తిశేషులు సర్దార్ గౌతు లచ్చన్న గౌడ్ అని రాష్ట్ర గౌడ్ సంఘం అధ్యక్షులు వాక రామ్ గోపాల్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెదకాకాని సెంటర్లో ఉన్నగౌతు లచ్చన్న 115వ,జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది, ఎక్స్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారంకి లక్ష్మీనారాయణ అధ్యక్షు వహించారు. ఈ సందర్భంగా రామ్ గోపాల్ మాట్లాడుతూ గౌత లచ్చన్న ఆశయాలు నేటి తరం వారికి ఆదర్శం కావాలని, ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. అనంతరం విగ్రహం వద్ద చెట్లను నాటి స్వీట్ పంపిణీ చేశారు కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశాన శంకర్రావు, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు క్రాంతి కుమార్, దోస పాటి నాగేశ్వరరావు,టిడిపి మండల అధ్యక్షుడు వెలివేటి మురళీకృష్ణ,బీసీ నాయకులు కుక్కల రాంప్రసాద్,కారంక వెంకటేశ్వరరావు,శివాజీ,రేఖా ప్రసాద్,కారంకి కోటేశ్వరావు, పూర్ణచందర్రావు, నాగరాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ కమ్యూనిటీ డెవలప్మెంట్ మహిళా సాధికారత కోసం అంకితం చేయబడింది...

### -డి.ఎం.ఎస్.ప్రెసిడెంట్ -చిన్మోయీ దాస్...



రామగుండం **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** రామగుండం ఎన్టీపీసీ సిఎస్ఆర్ - సిడి కమ్యూనిటీ డెవలప్మెంట్ మహిళా సాధికారత కోసం అంకితం చేయబడిందని కమ్యూనిటీ డెవలప్మెంట్ మహిళా సాధికారత లక్ష్యంతో, రామగుండం, తెలంగాణ మళ్లీ ఒక చొరవతో వచ్చి 3 నెలలు శిక్షణ నిర్వహించింది. లైఫ్ స్కిల్ అకాడమీలో 2024 ఆగస్టు 16న. డిఎంఎస్ ప్రెసిడెంట్ శ్రీమతి చిన్మోయీ దాస్ ప్రారంభించారు. 50 మంది పిఎవి ల మహిళల కోసం టైలరింగ్, బ్యూటీషియన్ ప్రోగ్రామ్. "ప్రతి స్త్రీ ఆర్థికంగా, స్వతంత్రంగా ఉండాలి, తన కుటుంబానికి సహకరించాలి, సహాయం చేయాలి- అని శ్రీమతి చిన్మయి దాస్ అన్నారు. ఆమె యువ పండితులు, జెమ్ అమ్మాయిలతో కూడా సంభాషించి, లైబ్రరీలకు వెళ్లి వారి లక్ష్యాన్ని గుర్తించడానికి ప్రయత్నించమని, వారికి సలహా ఇచ్చింది, వారు తమ అధ్యయనాన్ని వదిలివేయకూడదు. 10వ. తరగతి తర్వాత విద్య సాధికారత దిశగా మొదటి మెట్టు, 10వ. తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఉత్కర్ష్ స్కాలర్షిప్‌లు అందించబడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజోయ్ కుమార్ సిక్దర్,హెడ్ ఆఫ్ ఎచ్ అర్ , శ్రీమతి జ్యోత్సనా త్రిపాఠి, వైస్ ప్రెసిడెంట్ డి ఎం ఎస్, శ్రీమతి రూపా సింఘా రాయ్, వెల్ఫేర్ ఇంచార్జ్, డి ఎం ఎస్, డి ఎం ఎస్ యొక్క ఇతర సీనియర్ సభ్యులు, ఎచ్ అర్ విభాగానికి చెందిన అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లు

-అన్నా క్యాంటీన్ల నిర్వహణకు దాతలు సహకరించాలి

-రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్

రేపల్లె **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను పున ప్రారంభించడం శుభ పరిణామమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. పట్టణములో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మున్సిపల్ పార్కు వద్ద ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్ ను శుక్రవారం మంత్రి పున ప్రారంభం చేశారు. క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి అనగాని ప్రజలకు భోజనాలు స్వయంగా వడ్డించారు. ప్రజలతో మమేకమై క్యాంటిన్లో భోజనం చేశారు. ఈ మేరకు భోజనానికి వచ్చిన ప్రతి ఒక్కరికి తన సొంత ఖర్చులతో ఉచితంగా భోజనం ఏర్పాటు





చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్రంలో 100 అన్న క్యాంటీన్లను పున ప్రారంభించడం శుభ పరిణామం అని అన్నారు. గత ప్రభుత్వం పేదల పొట్ట కొట్టే విధంగా అన్న క్యాంటీన్లను అణచి వేసిందని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కక్ష పూరితంగా వ్యవహరించి పేదల కడుపు కొట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అధికారం చేపట్టిన వెంటనే ఐదు అద్భుత పథకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతకాలు చేశారని గుర్తు చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వాలు మారిన అన్నా క్యాంటీన్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వతహాగా పేదలకు భోజనం అందించే విధంగా అన్న క్యాంటీన్లను తీర్చిదిద్దుతున్నట్టు చెప్పారు. దాతలు సహకారంతో అన్నా క్యాంటీన్లను మరింత అభివృద్ధి చేసే విధంగా ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. పేదవారికి సాయం చేయాలనే సంకల్పం ఉన్నవారు పుట్టినరోజు, పెళ్లిరోజు లాంటి శుభకార్యాలు, వేడుకలు చేసుకునేవారు పేదలకు పట్టెడు అన్నం పెట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పేదలు ఎవరు ఆకలితో ఉండకూడదని ఆశయంతో కూటమి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను పున ప్రారంభించిందని తెలిపారు. ఈ సందర్భంగా టీడిపి నాయకులు సురేష్ రూ .25 వేల రూపాయల ఆర్థిక సాయం అన్న క్యాంటీన్ కు అందజేశారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామని చెప్పారు.రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని వివరించారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర అభివృద్ధితో పాటు, పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ హేలా షారోన్, తహసీల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ శేషాద్రి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల17వైద్య సేవలు బంద్

రేపల్లె **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** కలకత్తా నగరంలో జరిగిన వైద్య పీజీ విద్యార్థి పై జరిగిన అమానుష అత్యాచారానికి నిరసనగా దేశవ్యాప్తంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శనివారం ఉదయం నుంచి అనగా 17 -08 2024తేదీ ఉదయం 8 గంటల నుంచి 18వ తేదీ ఉదయం 8 గంటల వరకు ఐఎంఈ ఆధ్వర్యంలో డాక్టర్లందరూ వైద్య సేవలు బంద్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఓపి కేసులు చూడబడువు .అర్జెంట్ కేసులు మాత్రమే అటెండ్ అవ్వ వలెను. ఐఎంఏ సంఘీభావనికి నిబద్ధతకు ఒక పరీక్ష కాలం. డాక్టర్లు అందరు కూడా దీనికి సపోర్ట్ చేస్తున్నారు అలాగే ప్రజా సంఘాలు వివిధ పార్టీల అందరూ సంఘీభావం తెలియజేసి శనివారం మధ్యాహ్నం 12 గంటలకు జరుగు ఐఎంఏ ర్యాలీలో పాల్గొనవలసిందిగా కోరుచున్నాము. ర్యా లి అనంతరం రేపల్లె ఆర్ డి ఓ కు మెమరండం అందజేయడం జరుగుతుంది అనిడాక్టర్ వసంతం వీర రాఘవయ్య కార్యదర్శి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రేపల్లె తెలియజేశారు


## రామగుండం నగర పాలక సంస్థ లో పారిశుద్ధ్య కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ను సస్పెండ్ చేయాలి.....

### జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ కి వినతి పత్రం ఇచ్చిన ప్రజా సంఘాల నాయకులు....



రామగుండం **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని పారిశుద్ధ్య కార్మికులను వేధింపులకు గురి చేయడం తో పాటు, విజయ్ అనే పారిశుద్ధ్య కార్మికుడి ఆత్మహత్యకు చేసుకోవడానికి కారకుడైన హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ను సస్పెండ్ చేయాలని ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్ లు జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ ని కోరారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చిన అనంతరం వారు మాట్లాడుతూ, రామగుండం నగరపాలక సంస్థలోని పారిశుద్ధ్య విభాగం మొదటి నుండి అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ, రామగుండం నగరపాలక సంస్థ పేరును పరువు ప్రతిష్టను మంటగల్పుతున్నారని వారు ఆరోపించారు . స్వాతంత్ర్య దినోత్సవం రోజున పారిశుద్ధ్య విభాగం కు చెందిన ఒక కార్మికుడు విజయ్ పారిశుద్ధ్య విభాగం లో హెల్త్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కిరణ్ భయంకరమైనటువంటి వేధింపులు భరించలేక, రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం లోనే మేయర్, కమిషనర్ లు , ఇతర ప్రజాప్రతినిధులు జెండా ఆవిష్కరించిన కొద్ది క్షణాల్లో పెట్రోల్ పోసుకొని, ఆత్మహత్య ప్రయత్నం చేయడం నిజంగా దురదృష్టకరమైనటువంటి పరిణామమని వారు పేర్కొన్నారు.అవినీతి పరుడైనటువంటి హెల్త్ అసిస్టెంట్ కిరణ్ పై అనేకమైనటువంటి ఆరోపణలు ఉన్నప్పటికీ ముఖ్యంగా పెట్రోల్,డీజిల్ కుంభకోణానికి పాల్పడుతున్నారని, కొంతమంది అధికార పార్టీ నేతల అండదండలతో నన్ను ఎవరూ ఏమీ చేయలేరు అనే నియంతలా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. గతములో కూడ ఇతని పై ఫిర్యాదు చేయడం జరిగిందని వారు గుర్తు చేయడం జరిగింది. చేశారు. అదేవిధంగా పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులను టార్గెట్ గా చేస్తూ, తనకు నచ్చిన వారికి ఒక రకమైన పనులు, తనకు గిట్టని వారిని ఇంకో రకమైనటువంటి పనులను చేయిస్తూ ఆత్మహత్యలు చేసుకునే విధంగా ప్రేరేపిస్తున్నాడని మీ దృష్టికి తీసుకురావడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కనుక ఆయన చేసే అవినీతి ఆరోపణలు, కార్మికుల వేధింపులపైన, సమగ్ర విచారణ చేసి ఆయనను సస్పెండ్ చేయాలని వారు కోరారు. అదే విధంగా మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రామగుండం నగరపాలక సంస్థ లోని పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న వంద మందికి పైగా పార్లమెంటు ఎన్నికలలో పనిచేసిన వారికి వేతనాలు అందలేదని కనుక వారికి వేతనాలు ఇప్పించగలరని వారు కోరారు. అదేవిధంగా 2020వ సంవత్సరంలో పారిశుద్ధ్య విభాగం కు సంబంధించిన కార్మికుల భద్రత కొరకు, వారి అవసరాల కొరకు సొసైటీ గ్రూప్ గా అప్పుడున్న నగర కమిషనర్ ఐఏఎస్ ఏర్పాటు చేయించడం జరిగింది. దానిలో భాగంగా ఇప్పటివరకు అట్టి నిధులు ఎక్కడున్నాయి...? ఎవరి దగ్గర ఉన్నాయి...? వాటిలో ఖర్చు ఎంత ఐనాయి, ఎంత ఉన్నాయి, వాటిని చూసుకునేది ఎవరు...? అనే విషయాల పై సమగ్ర విచారణ చేసి కార్మికులకు అన్ని రకాలుగా న్యాయం చేసే విధంగా చూడాలని వారు కోరారు.అనంతరం గౌరవ అదనపు కలెక్టర్ అరుణశ్రీ సానుకూలంగ స్పందించారు. సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకుంటమాని హామీ ఇచ్చారు.


## *హసన్ పర్తి సీఐ చేరాలును సన్మానించిన చాతల్ల వేణుగోపాల్*



హసన్ పర్తి మండలం **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** హసన్ పర్తి మండల సీఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన చేరాలు ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువాతో సత్కరించిన టీమ్ జిల్లా ఇన్చార్జి చాతల్ల వేణుగోపాల్ తదనంతరం సీఐ మాట్లాడుతూ మండలములో ఏ లాంటి అసాంఘిక కార్యకలపాలు జరగకుండా శాంతి భద్రతల పరిరక్షణ కోసం అందరు పాటుపడాలని చెప్పడం జరిగింది.

## సుపరిపాలన అధ్యక్షుడు అటల్ బిహారీ వాజ్ పేయ్.

### మహెూన్నత వ్యక్తి అటల్ జీ



ఏలేశ్వరం**ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** దేశాభివృద్ధి, సమాజ నిర్మాణానికి జీవితాన్ని అంకితం చేసిన భారత మాజీ ప్రధాని , సుపరిపాలన దక్షుడు,భారత రత్న డాక్టర్ అటల్ బిహారీ వాజపేయి అని బీజేపీ కాకినాడ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం నాడు వాజపేయి వర్ధంతి సందర్భంగా మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు వాజపేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి. అనంతరం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా జాతీయ రహదారులు నిర్మాణం,సాంకేతిక రంగం అభివృద్ధి,నిరుపేదలకు అంత్యోదయ అన్న యోజన పథకం అమలు, అణు పరీక్షలు నిర్వహించి ప్రపంచానికి భారత్ శక్తిని చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి అటల్ జీ అని కొనియాడారు. అటల్ జీ స్ఫూర్తితో ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని వికసిత భారత్ సంకల్పంతో సంక్షేమ, అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో గోగుల అఖిల,భేరి గణేష్, అడబాల సాయి,పైడిసెట్టి శ్రీనివాస్,గిడియాల ప్రసన్న,కొల్లా మణికంత, చిట్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమర యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న 115 జయంతి.



పొన్నూరు **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** స్వాతంత్ర సమర యోధుడు ప్రజా నాయకుడు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 115 జయంతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తెనాలి మరిస్ పేట ఆయన నివాసం వద్ద సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న 1909 ఆగస్ట్ 16 తేదిన ఒక్క సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు 8వ సంతానంగా జన్మించారు. స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ పాలకులకు ఎదురొడ్డిన సర్దార్ గౌతు లచ్చన్న ధైర్యసాహసాలను మెచ్చిన అప్పటి ప్రజలు సర్దార్ అని బిరుదుతో గౌరవించారు. ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండే గొప్ప మనస్తత్వం నాటికి నేటి తరానికి వారధిగా నిలిచిన సర్దార్ గౌతు లచ్చన్న భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన పోరాటాలు కురిపించిన ప్రేమానురాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనడంతో స్వాతంత్ర సమర బాటలో ప్రవేశించారు .స్వాతంత్ర అనంతరం ఉద్యమ బాట నుండి ప్రజల మనిషిగా నిస్వార్థంతో రాజకీయ బాట పట్టారు 1952 లో కృషికార్ లోక్ పార్టీ అభ్యర్థిగా మద్రాసు రాష్ట్రం శాసనసభకు ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు .1955 లో శ్రీకాకుళం జిల్లా సోంపేట నియోజకవర్గం నుండి ఆంధ్రపదేశ్ శాసనసభకు ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు. 1962 లో స్వాతంత్రం పార్టీ అభ్యర్థిగా ఆంధ్రపదేశ్ శాసనసభకు ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు. 1967 లో స్వతంత్రం పార్టీ అభ్యర్థిగా శ్రీకాకుళం నియోజకవర్గం నుండి లోక్ సభకు ఎంపీగా ఎన్నికయ్యారు మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎమ్మెల్యే ఎన్నికయ్యారు. ఒకేసారి ఎంపీగా , ఎమ్మెల్యేగా ఎన్నికవడం ఆయన గొప్పదనానికి నిదర్శనం 1978 లో సోంపేట నియోజకవర్గం నుండి జనతా పార్టీ అభ్యర్థిగా ఆంధ్రపదేశ్ శాసనసభకు ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు. సర్దార్ గౌతు లచ్చన్న ఏ పార్టీలో నుండి పోటీ చేసిన ఎమ్మెల్యేగా ఐదు సార్లు ఎంపీగా ఒక్కసారి గెలిచిన సర్దార్ గౌతు లచ్చన్న చేసిన సేవలు మరువలేనివి సర్దార్ గౌతు లచ్చన్న శ్రీకాకుళం జిల్లా పాటు ఆంధ్రపదేశ్ రాష్ట్రంలోని బీసీల అభ్యున్నతికి విశేష కృషి చేశారని ఇలాంటి మహనీయుని మనందరం ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలని కందుల వేణు వర్ధన్ తెలిపారు.

## పులసల నూతలలో గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట

నార్పల **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** మండలంలోని పులసలనూతల గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామస్తులంతా కలిసి వైభవోపేతంగా, భక్తిశ్రద్ధలతో శుక్రవారం ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వకాలం నుండి గ్రామ దేవతగా భాసిల్లుతూ గంగమ్మ తల్లిగా పూజలందుకుంటున్న పెద్దమ్మకు విగ్రహాన్ని తయారు చేయించి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని శ్రావణ శుక్రవారం సందర్భంగా వేద బ్రాహ్మణోత్తముల చేత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమీప గ్రామాల నుండి వేలాదిమంది మహిళలు, భక్తాదులు తరలివచ్చారు. వీరి రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామదేవతలైన పోతులయ్య విగ్రహాన్ని కూడా ఈ సందర్భంగా ప్రతిష్టించారు. నాగుల కట్ట కి కూడా గ్రామస్తులు ప్రత్యేక పూజలను నిర్వహించి, మొక్కుబడులు చెల్లించుకున్నారు. పెద్దమ్మ తల్లి, పోతులయ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన భక్తాదులకు గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గోడ కూలి ఇద్దరు బాలురు మృతి...



పొన్నూరు **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పెదకాకాని మండల కేంద్రంలోనిఈ ఎస్సీ కాలనీలో శుక్రవారం ఇద్దరు బాలురు ఆటలాడుకుంటుండగా గోడ కూలి అక్కడకక్కడే మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. కోలాటపు సాత్విక్ (13), బంగారు సిద్ధార్థ(15)ఇద్దరు స్నేహితులు గ్రామంలో ఓ వీధిలో రోడ్డుపై ఆటలాడుతుండగా హఠాత్తుగా ప్రక్కన ఉన్న గోడ కూలి ఇద్దరిపై పడింది. ఈ ఘటన ఇద్దరు బాలురు అక్కడికక్కడే మృతి చెందారు. సాత్విక్ వెనిగండ్ల హైస్కూల్లో 6 వ తరగతి చదువుతున్నాడు. సిద్ధార్థ స్థానికంగానే ఎలక్ట్రిషన్ పని చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఇద్దరు బాలురు హఠాత్తుగా చనిపోవడంతో వారి కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపించారు. పెదకాకాని పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మర్యాద పూర్వకంగా ఎటపాక సిఐను కలిసి సన్మానించిన ఆయుర్వేదడా.జమాల్ ఖాన్.



ఎటపాక **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :**ఎటపాక సిఐ గా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.కన్నప్ప రాజును ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జె కె సి టీ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా సీఐ ని కలిసి శాలువాతో సన్మానించి మెమొంటోను అందజేశారు. తదుపరి బదిలీపై వెళుతున్న సీఐ రామారావును కూడా సన్మానించి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ.. మారుమూల గిరిజన ప్రాంతాల్లో శాంతిభద్రతలు కాపాడే క్రమంలోనే కాకుండా వరదల సమయంలో కూడా పోలీసు సేవలు అందించే క్రమంలో ప్రముఖ పాత్ర వహించారని శాంతి భద్రతలు కాపాడే క్రమంలో పోలీసు అధికారిగా సేవలందించారని ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించే అవకాశం నాకు కలిగినందుకు చాలా సంతోషంగా ఉందని వారిని కొనియాడారు. మన్యం ప్రాంతంలో యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా వారికి మంచి కౌన్సిలింగ్ ఇస్తూ వారిలో మార్పును తీసుకువచ్చే క్రమంలో అనేక కార్యక్రమాలను అమలు చేయడంలో కృతర్థులయ్యారని తెలిపారు. ముంపు మండలాల్లో ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగినందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందని వృత్తిపట్ల నిజాయితీ నిబద్ధత తో పనిచేయడం చాలా ఆనందంగా ఉందని సిఐలు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జె కె సిటీ ట్రస్ట్ సభ్యులు ఎస్ కే రియాజ్ ,ఎస్కే షాజహాన్, నటరాజ్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు .

## నేడు వైద్యశాలలు బంద్: ఐఎంఏ ప్రెసిడెంట్ డా. రవీంద్ర బాబు.

పొన్నూరు **ఆగస్టు 16 జనం రిపోర్టర్ :** పశ్చిమబెంగాల్ లోని ఆర్ జి కార్ వైద్య కళాశాలలో రెసిడెంట్ వైద్యురాలిపై అత్యాచార ఘటనకు నిరసనగా ఐఎంఏ పిలుపుమేరకు రేపు శనివారం పొన్నూరు పట్టణంలో వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సజ్జ రవీంద్రబాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలని, ఇటువంటి ఘటనలపై ప్రత్యేక చట్టాలు తేవాలని 24 గంటలు వైద్యశాలలు బంద్ ప్రకటించామన్నారు.

# 77 ఏళ్లు గడిచినా 2 శాతం దాటని విద్యా బడ్జెట్

## పులసలనూతలలో గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట



నార్పల ఆగస్టు 16 జనం రిపోర్టర్ : మండలంలోని పులసలనూతల గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామస్తులంతా కలిసి వైభవోపేతంగా, భక్తిశ్రద్ధలతో శుక్రవారం ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వకాలం నుండి గ్రామ దేవతగా భాసిల్లుతూ గంగమ్మ తల్లిగా పూజలందుకుంటున్న పెద్దమ్మకు విగ్రహాన్ని తయారు చేయించి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని శ్రావణ శుక్రవారం సందర్భంగా వేద బ్రాహ్మణోత్తముల చేత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమీప గ్రామాల నుండి వేలాదిమంది మహిళలు, భక్తాదులు తరలివచ్చారు. వీరి రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామదేవతలైన పోతులయ్య విగ్రహాన్ని కూడా ఈ సందర్భంగా ప్రతిష్టించారు. నాగుల కట్ట కి కూడా గ్రామస్తులు ప్రత్యేక పూజలను నిర్వహించి, మొక్కుబడులు చెల్లించుకున్నారు. పెద్దమ్మ తల్లి, పోతులయ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన భక్తాదులకు గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రామగుండం థర్మల్ బి స్టేషన్ కొత్తగా 800 మెఘ వార్ట్ సుపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్ ను టీస్ జెన్కో ద్వారా నిర్మించాలి....

### టి ఎస్ జెన్కో రాష్ట డైరెక్టర్ ప్రాజెక్ట్స్ సచ్చిదానందం కలిసిన ఎంప్లాయీస్ రిటైర్డ్,డిపెండెంట్ వెల్ఫేర్ అసోయేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అహ్మద్ బాబు...




రామగుండం ఆగస్టు 16 జనం రిపోర్టర్ : రామగుండం సూపర్ థర్మల్ బి స్టేషన్ జెన్కో గెస్ట్ హౌస్ లో టీఎస్ జెన్కో రాష్ట్ర డైరెక్టర్ సివిల్,హెచ్ ఆర్ అజయ్, టీస్ జెన్కో రాష్ట్ర డైరెక్టర్ ప్రాజెక్ట్స్ సచ్చిదానంద ని కలిసిన టీఎస్ జెన్కో ట్రాన్స్కో డిస్కమ్స్ ఎంప్లాయీస్ రిటైర్డ్ ఎంప్లాయీస్, డిపెండెంట్ వెల్ఫేర్ అసోయేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అహ్మద్ బాబు. రామగుండం లోని రామగుండం థర్మల్ బి స్టేషన్ 62.5 మెగా వార్ట్ పవర్ ప్లాంట్ స్థానం లో కొత్తగా 800 మెగా వార్ట్ సుపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్ ను టీస్ జెన్కో ద్వారా నిర్మించాలి అని వినతి పత్రం అందజేశారు. రామగుండం పట్టణం లో అన్ని వనరులు ఉన్నాయి అని 800 మెగావార్ట్ ప్లాంట్ కు సరిపడే అన్ని వనరులు, టీఎస్ జెన్కో కు 700 వందల ఎకరాల సొంత భూమి కూడా ఉంది అని, జెన్కో ద్వారా ప్లాంట్ నిర్మిస్తే పవర్ యూనిట్ కాస్ట్ కూడా తక్కువ అవుతుంది అని, కొన్ని సంవత్సరాల నుండి కొత్త ప్లాంట్ కోసం ఎదురు చూస్తున్న "ఏ పవర్ హౌస్, బి పవర్ హౌస్ 600 లకు పైచిలుకు ,కార్మిక కుటుంబాల పిల్లలు, డిపెండెంట్లు,స్థానిక చదువుకున్న నిరుద్యోగ యువకులకు ఉపాధి దొరుకుతుంది అని, స్థానికంగా 70 సంవత్సరాల నుండి స్థిరపడి ఉన్న కొన్ని వందల కుటుంబాలు, చిన్న వ్యాపారులకు కూడా ఉపాధి దొరుకుతుందనీ అహ్మద్ బాబు అన్నారు. ఇట్టి విషయంపై డైరెక్టర్ అజయ్ సానుకూలంగా స్పందించారని, టిస్ జెన్కో సి.ఎం. డి.కి ఇక్కడి వాస్తవ పరిస్థితులు వివరిస్తాను అని చెప్పారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ కాన్స్ట్రక్షన్స్ పి.వి. శ్రీనివాస్ బి స్టేషన్ సీనియర్ ఇంజనీర్ విజేందర్, రజాక్, ముజాహిద్ , వాజిద్, నిజాం, థౌఫిక్, అఫ్సర్, అయ్యుబ్, నిస్సార్, అమీర్, ముజాహిద్ , రయ్యాన్, అఫ్జల్ పాల్గొన్నారు.

## ఆగస్టు 17 నుంచి ఆన్ లైన్ ద్వారా ఇసుక బుకింగ్....

-మన ఇసుక వాహనం ద్వారా ఇసుక సరఫరాకు చర్యలు...

-బుకింగ్ చేసిన 48 గంటల లోగా ఇసుక సరఫరా...

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం ఆగస్టు 16 జనం రిపోర్టర్ : సాండ్ టాక్సీ ద్వారా ఇసుక సరఫరాకు ఆన్ లైన్ బుకింగ్ ప్రక్రియ ఆగస్టు 17 నుంచి ప్రారంభమవు తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీరుకుల్ల, గట్టెపల్లి ఇసుక రీచ్ ల నుండి సాండ్ టాక్సీ (మన ఇసుక వాహనం) విధానాన్ని ప్రారంభిస్తున్నామని, మన జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, ధర్మారం, జూలపల్లి , ఎలిగేడు, ఓదెల మండలాల ప్రజలకు సాండ్ టాక్సీ ద్వారా ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి, సుల్తానాబాద్, ధర్మారం, జూలపల్లి , ఎలిగేడు, ఓదెల మండలాల ప్రజలు ఇసుక సరఫరా కోసం ఆగస్టు 17 నుంచి ఆన్ లైన్ వెబ్ సైట్ లో బుకింగ్ చేసుకోవాలని, ఇసుక బుక్ చేసిన 48 గంటల లోగా డెలీవరీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. టన్ ఇసుక సరఫరా కోసం ఓదెల మండలానికి 1900 రూపాయలు, కాల్వ శ్రీరాంపూర్ మండలానికి 1900 రూపాయలు, పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి 1900 రూపాయలు, పెద్దపల్లి మండలం సబితం గ్రామానికి 2100 రూపాయలు, జూలపల్లి మండలానికి 2100 రూపాయలు, ధర్మారం మండలానికి 2100 రూపాయలు, పెద్దపల్లి మండలానికి 1750 రూపాయలు,ఎలిగేడు మండలానికి 1750 రూపాయలు, సుల్తానాబాద్ మండలానికి 1100 రూపాయలకు సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. మన ఇసుక వాహనం వెబ్ సైట్ లో బుకింగ్ చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం నుంచి ఇసుక డెలివరీ ప్రారంభిస్తామని తెలిపారు. మన ఇసుక వాహనం కాల్ సెంటర్ ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఏర్పాటు చేశామని, ఇసుక బుకింగ్ లో ఇబ్బందులు ఎదురైతే కాల్ సెంటర్ నెంబర్ 08728-223310, 08728-223318 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని , ఇతర ముఖ్య సమాచారం కోసం ఇంచార్జి అధికారి కే.శ్రీనివాస్ 9515977538 నంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## తండ్రి జ్ఞాపకార్థం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు



రాజవొమ్మంగి, ఆగస్టు 16 జనం రిపోర్టర్ :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకుని పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు స్వర్గీయ కొంపెల్ల వెంకట సుబ్రహ్మణ్య శర్మ,(పెదతెలుగు మాష్టార్),లక్ష్మీ కామేశ్వరి దంపతులు జ్ఞాపకార్థం వారి కుమారులు గత సంవత్సరం 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 1,2,3 స్థానాల్లో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థిని,విద్యార్థులైన బీ.భువనేశ్వరి,ఆ.ఆనంద్ తదితరులకు ప్రోత్సాహక బహుమతిలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ అధ్యక్షతన అందజేయడం జరిగింది ప్రస్తుత 9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులు తెలుగు వ్యాసరచనలో ప్రతిభ కనబర్చిన వారికి ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేశారు ఈ కార్యక్రమం 2006 సంవత్సరం నుండి పెద్దతెలుగు మాస్టారు జ్ఞాపకార్థం అల్లూరి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అందజేస్తున్నట్లు మాష్టారు కుటుంబ సభ్యులు తెలిపారు ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల మాజీ చైర్మన్ తోపాటు బివిఎస్ఎన్ గుప్తా,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## విక‌సిత భారత్ పేరుతో ప్రజలను నమ్మిస్తే.... మరి ఆచరణలో పథకాలు కొనసాగాలి కదా !

### వడ్డేపల్లి మల్లేశం

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 16 జనం రిపోర్టర్ : ప్రపంచ దేశాలకే తలమానికంగా ప్రజల హక్కులు ప్రాథమిక విధులతో పాటు పరిపాలకుల బాధ్యతలు ఆదేశిక సూత్రాలతో పాటు స్వతంత్ర న్యాయ వ్యవస్థను అక్షర బద్ధం చేయడంతో పాటు స్వయం ప్రతిపత్తి గల రాజ్యాంగబద్ధ సంస్థలను నె లకొల్పి వాటి ఉనికి ప్రశ్నార్థం కాకుండా చూడాలని ఆదేశించిన భారత రాజ్యాంగంను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలోని రాజ్యాంగ రచన కమిటీ 2 సంవత్సరముల 11 నెలల 18 రోజుల పాటు శ్రమించి అప్పగించడం జరిగింది .రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్లమెంటులో న్యాయశాఖ మంత్రిగా కొనసాగ లేక రాజీనామ పర్వంతో ఏ రకంగా స్వతంత్ర భారత వ్యవస్థ ప్రారంభమైందో మనం అర్థం చేసుకోవచ్చు. అదే సందర్భంలో భారత రాజ్యాంగ పరిషత్ కు రాజ్యాంగాన్ని అప్పగించిన సందర్భంలో అంబేద్కర్ చేసిన హెచ్చరిక పాలకులను కళ్ళు తెరిచేలా ప్రజలకు సేవకులమే కానీ శాసనకర్తలు కాదు అని అంగీకరించేలా ఉన్నప్పటికీ స్వార్థం, దోపిడి ,పీడన వంచన ,అత్యాచారాలు, హత్యలు, ఆత్మహత్యలు ,పేదరిక నిరుద్యోగాలకు నిలయంగా ఈ దేశాన్ని పాలకులు దిగజార్చినారు అంటే అతిశయోక్తి కాదు ."ప్రజల, రాజ్యాంగ మౌలిక లక్ష్యాలకు అనుగుణంగా పాలకులు ప్రజలకు సేవ చేయాలి. రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినా, పెట్టుబడజారి వర్గానికి తొత్తుగా వ్యవహరించినా, వ్యవస్థను ఖూనీ చేసినా అనివార్యమైన పరిస్థితులలో ప్రజలు ఆ వ్యవస్థను కూలదోసి తమకు నచ్చిన రాజకీయ యంత్రాంగాన్ని సిద్ధం చేసుకుంటారు ఆ శక్తిని ఎవరూ ఆపలేరు" అని ఘాటుగా వక్కానించినా జరుగుతున్న అనర్థాలు , స్వార్థ చింతన ,పెట్టుబడిదారీ విధానం , న్యాయ రాజ్యాంగబద్ధ సంస్థల స్వయం ప్రతిపత్తిని కూలదోస్తున్న పాలకవర్గాల విధానం పక్షి తన పిల్లలను తానే పొడుచుకు తిన్నట్లుగా ఉన్నది.1966 లో నివేదిక సమర్పించిన కొఠారి కమిషన్ కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్లో 10 శాతం విద్యారంగానికి నిధులు కేటాయించాలని,కామాన్స్కూల్లై సూచించినప్పటికీ 77 ఏళ్ల తర్వాత ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన 2024 -25 బడ్జెట్లో విద్యా రంగానికి 2 శాతం నిధులను కేటాయించడం అంటే పేద వర్గాలు చదువుకునే ప్రభుత్వ విద్యారంగాన్ని ఖూనీ చేసీ ప్రైవేటు విద్యారంగాన్ని ప్రోత్సహించడమే అవుతుంది.

### వికసిత భారతంలో వికసించని కుసుమాలు

బంగారు తెలంగాణ పేరుతో కెసిఆర్ ప్రభుత్వము ఉధృత ప్రచారం కావించి ప్రజలను ఏరకంగా మోసగించినదో అదే రకంగా కేంద్రంలోని గత ప్రభుత్వాలతో సహా ప్రస్తుత ప్రభుత్వం కూడా దేశం వెలిగిపోతున్నది , వికసితభారత్, 20047 టార్గెట్ , వెయ్యిండ్ల ప్రణాళిక మావద్ద ఉన్నది అంటూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తూ ప్రజల మౌలిక అంశాలను మాత్రం విస్మరించడం విచారకరం . 48 లక్షల 20వేల 512 కోట్లతో కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ విద్యకు 2 శాతం ప్రభుత్వ ప్రైవేటీకరణ ధోరణికి మచ్చుతునక కాదా? ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న గత హామీ లక్షలకు పడిపోతే 15% జనాభా ఇప్పటికీ దారిద్రరేఖ దిగువన అల్లాడుతూ ఉండడం భారతావని వికసించినట్లు ఎట్లా అవుతుంది? ఇక బడ్జెట్లో నిధులు ప్రకటించినప్పటికీ 90 శాతం గా ఉన్నటువంటి సామాన్య అట్టడుగు పేద వర్గాలకు 6 నుండి 10 శాతం వాటా కూడా దక్కడం లేదని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తుంటే ఏ వర్గ ప్రయోజనం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. గత పది ఏళ్లుగా భారతదేశంలోని అనేక ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరించబడి ఉద్యోగాలు కోల్పోయి ప్రజా సంపద కొల్లగొట్టబడిన కారణంగా పేదరికం విచ్చలవిడిగా పెరిగిపోయింది . మరొకవైపు 40 శాతం సంపద కేవలం 1శాతం సంపన్న వర్గాల చేతిలో విలవిలలాడుతుంటే పేదవర్గాలు, వారి అభివృద్ధికి సంబంధించిన నినాదాలు కేవలం ప్రకటనల కేనా ?ప్రధానమంత్రి తన సొంత రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని కొనసాగించిన అనుభవాన్ని కనీసం దేశవ్యాప్తంగా అమలు చేయడానికి పూనుకోకపోవడం విచారకరం ఇటీవల కాలంలో ఒకటి రెండు రాష్ట్రాలు స్వయంకృషితో మద్య నిషేధాన్ని అమలు చేస్తూ ఉంటే మద్యం 6 నుండి 10% క్యాన్సర్ రోగాలు రావడానికి కారణమని నిపుణులు చెప్పినప్పటికీ నిషేధించడానికి పూనుకోకపోవడం అంటే ఆదాయ వనరుగా మద్యాన్ని భావించడమేనా ?అదే వారసత్వాన్ని అన్ని రాష్ట్రాలు కూడా కొనసాగిస్తున్న తరుణంలో పెద్దన్న పాత్ర వహించవలసిన కేంద్రం ఎవరి దారిన వారిని విడిచి పెడితే సామాన్య ప్రజలు గద్దలు ఎత్తుకుపోయిన కోడి పిల్లలు లాగా విలవిలలాడక ఇంకేం చేస్తారు? ఇదేనా పరిపాలనకు నిర్వచనం ? రాష్ట్రాలు తమ బడ్జెట్లో విద్యకు 30% కేటాయించవలసి ఉంటే ఢిల్లీ గోవా చెన్నై కేరళ వంటి కొన్ని రాష్ట్రాలు 25 శాతం నుండి 15% వరకు అయినా అమలు చేస్తుంటే ఉద్యమ పార్టీ అని చెప్పుకున్న టీఆర్ఎస్ తన పదేళ్ల కాలంలో 6 శాతం కూడా విద్యకు కేటాయించకపోవడం బంగారు తెలంగాణకు దర్పణమా? ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం తన బడ్జెట్లో విద్యకు 8 శాతం మాత్రమే కేటాయించడం కూడా విచారకరం కనీసం ఉమ్మడి రాష్ట్రంలో మాదిరిగా 15% నిధులను కేటాయించి రాబోయే కాలంలో తన చిత్తశుద్ధిని చాటుకోవాలని ప్రజలు ప్రజాస్వామికవాదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. చేదు అనుభవాలు, అమానవీయ సంఘటనలు, కొనసాగుతున్న దోపిడి వర్గాల పీడన , దోపిడి వర్గాలకు కేంద్ర ప్రభుత్వం అప్పనంగా మాఫీ చేసిన 16 లక్షల కోట్ల రుణం 78వ స్వాతంత్ర దినోత్సవ వేల చర్చ అయినప్పుడు స్వతంత్ర దేశమని సంబర పడదామా ?పరాయి పాలన లాంటి పరిస్థితులు కొనసాగుతున్నందుకు బాధపడదామా? ఆలోచించుకోవలసిన తరణం ఆసన్నమైనది .కొన్ని రంగాలకు బడ్జెట్లో భారీగా కేటాయించినట్లు కనిపించినప్పటికీ ఆచరణలో ఖర్చు చేయకపోవడం విడ్డూరం . 2023 -24 సంవత్సరాలకి కేంద్రం తన బడ్జెట్లో వ్యవసాయం గ్రామీణాభివృద్ధి ఇందన లాంటి ఏడు కీలక రంగాలకు కేటాయించిన కోటానుకోట్ల రూపాయల లో సుమారు 1.21 లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేయలేకపోయినారని పరిశీలకులు వెల్లడించడాన్ని ఏమనాలి. ఆర్థిక సర్వే మేరకు నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటే 2030 నాటికి ప్రతి ఏటా 78.5 లక్షల ఉద్యోగాల సృష్టి జరగాల్సిన అవసరం ఉన్నదని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు అందుకు తగిన నిధి సమకూర్చుకోవడం ప్రస్తుతం ఉన్న పెను సవాల్. ఇక ఆకాశంలో సగం అని భావిస్తున్న మహిళలను గూర్చి ఆలోచిస్తే అంగడి సరుకుగా ఆట బొమ్మగా చిత్రీకరించబడుతున్న మహిళల దుస్థితి పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కడ కూడా కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలేవు. పర్యవసానంగా అత్యాచారాలు, హత్యలు, ఆత్మహత్యలు స్త్రీలపై లైంగిక వేధింపులు అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయి .మహిళలు ఇలా తోటి సమాజం పెట్టుబడిదారులు భూస్వాములు సంపన్న వర్గాల చేతిలో పీడించబడి దోపిడీకి వేధింపులకు బలవుతుంటే వెయ్యేండ్ల ప్రణాళిక ఏది అని సామాన్యులు అడుగుతున్న ప్రశ్నకు ప్రభుత్వాలు ఏం సమాధానం చెప్తాయి ?. 2018 -22 మధ్యకాలంలో 4 లక్షల పైచిలుకు మహిళలు, 1.27 లక్షల మంది చిన్నారులు అదృశ్యమైనట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి వారిలో 2.05 లక్షల మంది మహిళలు 80,561 మంది చిన్నారుల ఆచూకీ లభించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఇటీవల చెప్పినప్పటికీ ఇంకా లక్షలాది మంది ఆచూకీ తెలియకపోవడం పాలనలోని డొల్లతనాన్ని తెలియచేస్తున్నది . మరొకవైపు మానవ అక్రమ రవాణా యదేచ్చగా కొనసాగుతుంటే 2020లో 1, 714 కేసులు నమోదైతే 2022 నాటికి ఆ సంఖ్య 2250 కి ఎగబాకినదంటే ప్రజా జీవితం చిద్రమవుతున్న సంఘటనలే ఎక్కువ అని తెలుస్తున్నది . 77 ఏళ్లు ముగించుకున్న స్వతంత్ర దేశంలో సామాన్యుని ఆవేదనను ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అర్థం చేసుకొని ఈ సమస్యలను పునరావృతం కాకుండా చూడడంతో పాటు మరింత మెరుగైన సమాజాన్ని నిర్మించడానికి ప్రజలు ప్రజాస్వామ్య వాదులతో కూడిన కమిటీల ద్వారా ప్రణాళికలు ప్రారంభిస్తే సమయోచితంగా ఉంటుంది .అప్పుడు గాని రాజ్యాంగ ఫలాలు చట్టబద్ధంగా పేద అట్టడుగు వర్గాలకు అందవు.

## ఎమ్మెల్సీ ఏకగ్రీవ ఎన్నిక పై ఎంపిపి గోము వెంకటలక్ష్మి హర్షం




రాజవొమ్మంగి, ఆగస్టు 16 జనం రిపోర్టర్ :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో రాజవొమ్మంగి మండల ఎంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం విలేకరులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ విశాఖలో ఎమ్మెల్సీ ఎన్నికపై బొత్సా సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ విజయానికి ఒక్క త్రాటిపై 600 మంది ఎంపీటీసీలు,జెడ్పీటీసీలు ఎంపీపీలు,కౌన్సిలర్లు ఈవిజయాన్ని అందించినందుకు ఆమె ధన్యవాదాలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో బడధనాంపల్లి ఎంపీటీసీ సుంద్రు లోవలక్ష్మి ఉన్నారు

## పులసలనూతలలో గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట



నార్పల ఆగస్టు 16 జనం రిపోర్టర్ : మండలంలోని పులసలనూతల గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామస్తులంతా కలిసి వైభవోపేతంగా, భక్తిశ్రద్ధలతో శుక్రవారం ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వకాలం నుండి గ్రామ దేవతగా భాసిల్లుతూ గంగమ్మ తల్లిగా పూజలందుకుంటున్న పెద్దమ్మకు విగ్రహాన్ని తయారు చేయించి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని శ్రావణ శుక్రవారం సందర్భంగా వేద బ్రాహ్మణోత్తముల చేత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమీప గ్రామాల నుండి వేలాదిమంది మహిళలు, భక్తాదులు తరలివచ్చారు. వీరి రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామదేవతలైన పోతులయ్య విగ్రహాన్ని కూడా ఈ సందర్భంగా ప్రతిష్టించారు. నాగుల కట్ట కి కూడా గ్రామస్తులు ప్రత్యేక పూజలను నిర్వహించి, మొక్కుబడులు చెల్లించుకున్నారు. పెద్దమ్మ తల్లి, పోతులయ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన భక్తాదులకు గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర ని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించాలని పలు వినతులు ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి



రాజవొమ్మంగి,ఆగస్టు 16 జనం రిపోర్టర్ :అల్లూరి జిల్లా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ లు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైన్స్ జియాలజీ ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ని కలిసి రంపచోడవరం నియోజకవర్గం లోని పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వారు ఆయనకి వినతి పత్రాలు అందించడం జరిగింది సానుకూలంగా స్పందించి సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆమె వెంట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు విజయభాస్కర్ ఉన్నారు

## బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన తహసిల్దార్ సాకే బ్రహ్మయ్య.




నార్పల, ఆగస్టు 16 జనం రిపోర్టర్ : సింగనమల మండల కేంద్రంలోని బిసి బాలుర వసతి గృహాన్ని శుక్రవారం తహసిల్దార్ సాకే బ్రహ్మయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట ఆర్ ఐ హనుమాన్ ప్రసాద్. హాస్టల్ వార్డెన్ మస్తాన్. వీఆర్వో తాతయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఏ బి సి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ జన్మదిన వేడుకలు...



రామగుండం ఆగస్టు 16 జనం రిపోర్టర్ :రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ జన్మదిన సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ హాస్టల్లో ఫ్రూట్స్ , స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఏ బి సి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ మాట్లాడుతూ, గత 30 సంవత్సరాల నుండి ప్రాంత ప్రజల కోసం మేలు కోరుతూ, నిరుపేద కుటుంబాల అండగా ఉంటూ ప్రజాసేవనికే జీవితాన్ని అంకితం చేస్తూ, ముందుకు వచ్చిన మా నాయకుడిని రామగుండం నియోజకవర్గ ప్రజలు బాధ్యతతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మీరు మీ కుటుంబం ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు..



వాంకిడి (కౌటాల.) ఆగస్టు 16 జనం రిపోర్టర్ : కౌటాలమండలం గుండాయిపేట్ గ్రామానికి చెందిన జాడే పూజ, భోయర్ కాళిదాస్ వైరల్ జ్వరాలతో ఇటీవలే మృతి చెందడం జరిగింది. శుక్రవారం రోజు సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు వారి నివాసాలకు వెళ్లి చిత్ర పటాలకు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్యం నిర్వహించి, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని సూచించారు. పరామర్శించిన వారిలో భాజపా జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు నరులే వాను పటేల్, మాజీ సర్పంచ్ దుర్గం యశ్వంత్, మండల ప్రధాన కార్యదర్శి మిథున్ కవిరాజ్, కుంచాల విజయ్, ఆదే చందు, చందన్ ఖడే తిరుపతి, నానాజీ, మోరేశ్వర్ మరియు గ్రామస్తులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, చిత్రపటాలకు పాలాభిషేకం...

-రెండు లక్షల రుణమాఫీ తో రైతులలో ఆనందం...

-ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్....




వాంకిడి : ఆసిఫాబాద్ ఆగస్టు 16 జనం రిపోర్టర్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాటా ప్రకారం నేటి తొ రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫి అయ్యింది అని అన్నారు ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ మాటా ఇస్తే అది బండ మీద రాత లా వుంటుంది అని అన్నారు రైతులకు ఇచ్చిన మాటా ప్రకారం రెండు లక్షల రుణమాఫి చేయడం తో శుక్రవారం రోజుబస్టాండ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమం లో వారి వెంట స్థానిక నాయకులు నిజాం, జక్కన్న,జి సత్యన్న శంకర్ పటేల్,మారుతి పటేల్,బాలేశ్, అరిఫ్ఫ్ అలీ,తానాజి సెట్,స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుబి..

## మెట్రో స్టేషన్లో పార్కింగ్ వసూళ్లకు నిర్ణయం..!



**హైదరాబాద్, :** హైదరాబాద్ మెట్రో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇక నుండి మెట్రో స్టేషన్లో పార్కింగ్ కోసం పైసల్ వసూల్ చేయాలనీ నిర్ణయించుకుంది. ఈ మెట్రో పార్కింగ్ తాజాగా ఎల్ అండ్ టి ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే ఈ పార్కింగ్ ఫీజు అన్ని మెట్రో స్టేషన్ లలో ఉండదు. కేవలం నాగోల్. మియాపూర్ స్టేషన్ లలో మాత్రమే పార్కింగ్ వసూళ్లకు నిర్ణయం తీసుకుంది. ఈరోజు నాగోల్ స్టేషన్ లో ప్రయోగాత్మకంగా ఈ పార్కింగ్ ఫీజ్ అమలును చేపట్టారు. అయితే ఈనెల 25 నుంచి నాగోల్ మెట్రో వద్ద.. సెప్టెంబర్ 1 నుంచి మియాపూర్ స్టేషన్ వద్ద పార్కింగ్ ఫీజులు వసూల్ చేయాలనీ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఎల్ అండ్ టి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల మెట్రో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాగోల్, మియాపూర్ అనేవి మెట్రోలో చివరి స్టేషన్ లుల కాబట్టి అక్కడి నుండి సిటీ లోపలికి వచ్చేవారు ఎక్కువ మంది అక్కడ పార్కింగ్ ను ఉపయోగిస్తారు. అందుకే ఆ రెండు స్టేషన్ లలో ఈ పార్కింగ్ ఫీజు అనేది ప్రారంభించనున్నారు అధికారులు.

## అప్పుడు సూపర్ సిక్స్.. ఇప్పుడు సూపర్ చీట్..!



**అమరావతి,:** టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచిత్ర పరిస్తితి చూస్తున్నాం అని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మొదట సూపర్ సిక్స్ ని అధికారంలోకి వస్తె అమలు చేస్తామని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక సూపర్ చీట్ చేసి ప్రజలను మోసం చేస్తున్నారు. తెలంగాణలో తన పార్టీ అధికారంలోకి రావాలని ఏపీని ఆ రాష్ట్రానికి ఇవ్వాలని చూస్తున్నారు. అన్నా క్యాంటీన్ ల ఏర్పాటుకి మేము వ్యతిరేఖం కాదు. కానీ అన్నా క్యాంటీన్ లో ఎంత అవినీతి జరిగిందో అందరికీ తెలుసు. అన్నా క్యాంటీన్ లకు పచ్చ రంగు వేశారు. దీనికి చంద్రబాబు సమాధానం చెప్పాలి. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ పెట్టడం లేదని సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే చంద్రబాబు నైతిక విలువలకు కట్టుబడి పోటీ పెట్టలేదని టీడీపీ నేతలు డబ్బా కొడుతున్నారు. కానీ చంద్రబాబు రాజకీయ జీవితం అంతా అనైతికం. చంద్రబాబు కి నైతికత వుంటే ఎమ్మెల్సీ నోటిఫికేషన్ వచ్చినప్పుడే పోటీ పెట్టడం లేదని చెప్పవచ్చు కదా. చంద్రబాబు లాంటి వాళ్ళు నైతికత గురించి మాట్లాడటం సరికాదు అని అంబటి రాంబాబు తెలిపారు

## ఇంటింటా జాతీయ జెండా కార్యక్రమం విస్తరించడం సంతోషం




**అమరావతి,:** నేడు ఆగస్టు 15 స్వాత్రంత్య దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి పిలుపు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని.. దీని గురించి పోస్టు పెట్టారు. సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన సీఎం చంద్రబాబు.. మహోజ్వల చరిత గల మన దేశ సమగ్రతను కాపాడడం మనందరి కర్తవ్యమని పేర్కొన్నారు. అందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును అనుసరించి వరుసగా మూడో ఏడాది 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని చెప్పారు. ఇంటింటా జాతీయ జెండా అనే ఈ కార్యక్రమం మరింత విస్తరించడం సంతోషంగా ఉందనరి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు చెప్పారు. మరీ ముఖ్యంగా... మన తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకం జాతీయ జెండా రూపంలో ప్రతి ఇంటిపై ఎగరడం మనకు మరింత ప్రత్యేకమని చెప్పారు. పంద్రాగస్టున ప్రతి ఇంటిపై, ప్రతి కార్యాలయంపై మన మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేయాలని.. స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనాలని సీఎం చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు.. జాతీయ జెండాను సోషల్ మీడియా పేజీలలో ప్రొఫైల్ పిక్ గా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఇవన్నీ మనలో జాతీయ భావాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

## కాంగ్రెస్ అధికారం చేపట్టిన..
## 8 నెలల్లోనే రూ.50 వేల కోట్ల అప్పు



హైదరాబాద్: అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.50,000 కోట్లకు పైగా అప్పులు చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ చరిత్రలో ఇంత తక్కువ వ్యవధిలో అప్పులు చేయలేదని, ఇదే తీరు కొనసాగితే కాంగ్రెస్ ప్రభుత్వ పదవీకాలం ముగిసే నాటికి తెలంగాణ రాష్ట్రం మీద రూ.4-5 లక్షల కోట్ల అప్పుల భారం పడుతుందని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ హయాంలో పెరిగిపోతున్న అప్పులపై వచ్చిన వార్తలపై కేటీఆర్ స్పందించారు. కొత్త ప్రాజెక్టులేవీ ప్రారంభించకుండానే అప్పులు చేశారని, కాంగ్రెస్ వాగ్దానం చేసిన మార్పు ఇదేనా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని తెలంగాణ ప్రజలు ఇప్పుడు గుర్తించారని, తగిన సమయంలో దానికి జవాబుదారీగా ఉంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2023 నాటికి రాష్ట్రం రూ. 5,900 కోట్ల మిగులు బడ్జెట్‌లో ఉందని పేర్కొంటూ, ప్రస్తుత పరిస్థితిని బిఆర్ఎస్ ప్రభుత్వ రికార్డుతో పోల్చారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తప్పుడు వాదనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూనే కాంగ్రెస్ ఈ మిగులును భారీ అప్పుగా మార్చిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసిందని, ఇప్పుడు రుణాలు తీసుకోవడంలో అన్ని రికార్డులను బద్దలు కొట్టిందని కేటీఆర్ అన్నారు.

## ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్..



హైదరాబాద్: ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్ విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఉదయం 8:30 గంటలకు గాంధీ భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేస్తారు. 9.20 గంటలకి పరేడ్ గ్రౌండ్ చేరుకొని సైనికుల స్మారకానికి నివాళులు అర్పిస్తారు. ఉదయం 10 గంటలకు గోల్కొండ కోటకు చేరుకొని పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం కోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తారు. తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. స్వాతంత్ర్య వేడుక సంబురాల్లో పాల్గొని.. అనంతరం పలువురికి సేవా, పురస్కార పథకాలు అందజేస్తారు. గోల్కొండ కోట జెండా వందనం కార్యక్రమం అనంతరం.. ఉదయం 11.45 గంటలకు బేగం పేట విమానాశ్రయం నుండి భద్రాద్రి కొత్త గూడెం జిల్లాకు బయలుదేరుతారు. బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరి మధ్యాహ్నం 12:50 గంటలకు భద్రాద్రి కొత్త గూడెం జిల్లాకు చేరుకుంటారు. పుసుగూడెం వద్ద సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పైలాన్ ఆవిష్కరణ,అనంతరం పంప్ హౌజ్ స్విచ్ ఆన్ చేసి..అక్కడే మీడియాతో మాట్లాడతారు. అనంతరం ఖమ్మం జిల్లా వైరా చేసుకొని మూడో విడత 2లక్షల వరకు ఉన్న రైతు రుణమాఫీ ప్రారంభించి అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

# ఫ్యూచర్ సిటీ సాకారానికి..



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన విజయవంతమైంది. 19 కంపెనీలతో సంప్రదింపులు జరిపి రూ.31,532 కోట్ల పెట్టుబడులు, దాదాపు 30,750 కొత్త ఉద్యోగాలు సృష్టించేందుకు ఒప్పందాలు విజయవంతంగా ముగిశాయి. త్వరలో హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ సరసన ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకోబోతోందని, ఈ సిటీలో ప్రవాసుల పెట్టుబడుల ఆవశ్యకత ఎంతో ఉందని సీఎం తెలిపారు. అమెరికా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా ప్రకటించటం, హైదరాబాద్ 4.0 సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రాజెక్టులకు అమెరికాలో భారీ స్పందన లభించింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ రంగాల్లో ప్రపంచంలోనే పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ పర్యటనలో రూ.31,532 కోట్ల పెట్టుబడులను సాధించి తెలంగాణ పెట్టుబడుల గమ్యస్థానంగా అమెరికాలోని పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్షించింది. ఈ పర్యటనలో దాదాపు 19 కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు అవగాహన ఒప్పందాలు చేసుకున్నాయి. ప్రధానంగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్లు, ఐటీ ఎలక్ట్రానిక్ రంగాల్లో ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకునేందుకు కంపెనీలు అమితమైన ఆసక్తిని ప్రదర్శించాయి.

### తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా..

ఈ పర్యటనలో ప్రపంచంలో పేరొందిన కంపెనీలు రాష్ట్రంలో విస్తరణకు, కొత్త కేంద్రాలు నెలకొల్పేందుకు తమ సంసిద్ధతను వ్యక్తం చేశాయి. వీటితో పాటు హైదరాబాద్‌లో తమ డేటా సెంటర్ విస్తరణకు అమెజాన్ తీసుకున్న నిర్ణయం ఈ పర్యటనలో చెప్పకోదగ్గ మైలురాయిగా నిలిచింది. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ నుంచి ఫ్యూచర్ సిటీ నిర్మించేందుకు తమ ప్రభుత్వం ఎంచుకున్న ప్రణాళికలకు అమెరికాలోని పారిశ్రామికవేత్తల నుంచి భారీ మద్దతు లభించడం తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడేలా ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు తరలి రావటం శుభసూచకం. రాష్ట్రానికి ఫార్మా గ్లాస్ ట్యూబ్‌ల తయారీ కేంద్రం రానుంది. దీంతో రాష్ట్రంలో ఇప్పటికే వేగంగా విస్తరిస్తున్న ఫార్మాస్యూటికల్ రంగంలో ఉత్పాదకత సామర్థ్యం మరింత మెరుగుపడుతుంది. ప్రముఖ ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ హైదరాబాద్లో భారీ విస్తరణకు ముందుకొచ్చింది. సుమారు 15 వేల మందికి ఉద్యోగాలు కల్పించేలా దాదాపు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హైదరాబాద్‌లో కొత్త సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. గతేడాది ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఈ ఒప్పందంపై ప్రాథమిక చర్చలు జరిగాయి.. కాగ్నిజెంట్ కొత్త సెంటర్‌లో వేలాది మంది యువతకు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుంది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ద్వితీయ శ్రేణి నగరాలలో కూడా ఐటీ సేవల విస్తరించటానికి ఈ ఒప్పందం దోహదం చేస్తుంది.

### అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత..

ఇంజెక్షన్ల తయారీ సంస్థకు ఒప్పందం కోసం ప్రముఖ ఫార్మా కంపెనీ హైదరాబాద్ జీనోమ్ వ్యాలీలో సుమారు వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పించేలా రూ. 400 కోట్లతో ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు వివింట్ ఫార్మా ప్రకటించింది. ఇప్పటికే జీనోమ్ వ్యాలీలో ఆర్అండ్ డీ కేంద్రం నిర్వహిస్తున్న వివింట్ ఫార్మా అక్కడే ఐదున్నర ఎకరాల్లో ఇంజక్షన్ల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఇది దోహదం కాగలదు. అలాగే నగరంలో ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుకు అమ్జేన్ సంస్థ ముందుకొచ్చింది. హైటెక్ సిటీలో ఆరు అంతస్తుల్లో అంతర్జాతీయ బయోటెక్నాలజీ కంపెనీ అమ్జెన్ ఏర్పాటు చేయనున్న ఈ కొత్త సెంటర్‌లో సుమారు 3వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. మరోవైపు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటు ప్రణాళికలపై ప్రఖ్యాత అడోబ్ సిస్టమ్స్ శంతను నారాయణ్ ఆసక్తి కనబరిచారు. అమెరికాలో ప్రస్తుత పరిస్థితులు ఆర్థిక మాంద్యం అన్న సంకేతాలు ఇస్తున్నా.. అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత ఆర్థిక వ్యవస్థ గాడిన పడే సూచనలు కనిపిస్తున్నాయి.

### టైర్-2 ప్రాంతాలకు విస్తరణ..

అమెరికాకు చెందిన ప్రముఖ వాల్ష్ కర్రా హోల్డింగ్స్ సంస్థ తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలోని వీ-హబ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. వీ-హబ్‌లో 5 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టడానికి ఆ సంస్థ అంగీకారం తెలిపింది. రాబోయే ఐదేండ్లలో 100 మిలియన్ డాలర్ల (రూ.839 కోట్ల) పెట్టుబడులను తెలంగాణ కేంద్రంగా పురుడుపోసుకుంటోన్న స్టార్టప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టడం తెలంగాణ మహిళా పారిశ్రామికవేత్తలకు పెద్ద ప్రోత్సాహకం. పెట్టుబడులంటే హైదరాబాద్ ఒక్కటే కాదని ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్ నగర్, నల్గొండ లాంటి టైర్- 2 ప్రాంతాలను కూడా వారు ఎంచుకోవడం వల్ల ఆ ప్రాంత అభివృద్ధితో పాటు అక్కడ స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమ్మిళిత ఆర్థిక వృద్ధిని వేగంగా సాధించే నిధుల సమీకరణతో పాటు ఎక్కువ మందికి ఉపాధి కల్పన, నైపుణ్యాల వృద్ధికి అందులో సమానమైన ప్రాధాన్యత కల్పించడం అనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మందుకు సాగుతోంది.

# ఇక్కడి ప్రజలు అలా కారు..



బంగ్లా, శ్రీలంకలో మాదిరి భారత్‌లో కూడా ఏదో ఒక రోజు భారత ప్రజలు ప్రధాని మోడీ గృహంలోకి జొరబడతారని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ నేత, మాజీ ఎం.పి సజ్జన్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తప్పు. ఆ దేశాల్లో మాదిరి కాకుండా మన ప్రధాని ఓ సమర్ధ నాయకుడు, మంచి రాజకీయ చతురుడు, పాలనా సామర్థ్యం కలవారు. ఒక దేశ ప్రధానిని కలవాలి అంటే ఎన్నో నిబంధనలు ఉంటాయి. దుర్భేద్యమైన ప్రధాని నివాసాన్ని చుట్టు ముట్టాలి అన్నా, లోపలికి ప్రవేశించాలి అన్నా మాటలు కాదు. బంగ్లాలో మాదిరి ఇక్కడ ఉండదు. మరి సజ్జన్ సింగ్ ఎలా ఆ మాటలు అన్నారో అర్ధం కావడం లేదు. భారత ప్రధాని ఉక్కు మనిషి, బలమైన నాయకుడు. ఇక్కడ పార్టీలు ముఖ్యం కాదు. దేశాన్ని సమర్ధవంతంగా ముందుకు తీసుకుపోయే వ్యక్తులు అవసరం. అటువంటి లక్షణాలు ఉన్న వ్యక్తి మోడీ. బంగ్లాదేశ్, శ్రీలంకలో నిరసన కారులు ప్రధాని నివాసంలోకి జొరబడి అలజడి సృష్టించడం చూస్తే అక్కడ వారి భద్రత ఎంత లోపభూయిష్టంగా ఉందో అర్ధం అవుతోంది. ఏ దేశ ప్రధానికైనా గట్టి బందోబస్తు ఉంటుంది. రక్షణగా ఉన్న వాళ్లు చూస్తూ ఎలా ఊరుకుంటారు? అంటే అంత బలహీన వ్యక్తులు అక్కడ రక్షణగా ఉన్నారా? అనే సందేహం వస్తుంది. లేక రక్షణగా ఉన్నవాళ్లకి ముందస్తు సమాచారం చేరవేసి మేము వస్తున్నాం మీరు నిమిత్త మాత్రులుగా ఉండండి అని ఉప్పు అందించారా? ఇది అందరిని వేధిస్తున్న ప్రశ్న.

### మోడీ బలహీన నేత కాదు!

ప్రపంచ దేశాలు సైతం భారత ప్రధానిని ప్రశంసిస్తూ ఉంటే, మోడీవి తప్పుడు విధానాలు అని మాట్లాడటం సబబు కాదు. ప్రజా ప్రయోజనకరమైన విధానాలు, సంక్షేమ చర్యలు, దేశాల మధ్య మంచి సంబంధాలు నెరిపితేనే ఏ దేశమైనా దృఢంగా ఉంటుంది. అటువంటి దృఢత్వం మోదీకి ఉంది. పొరుగు దేశాలలో రాజకీయ అల్లర్లు, అస్థిరత్వం ఉంటే, భారత్‌లో ప్రజాస్వామ్యం వికసిస్తోంది. తీవ్ర కరువుకు కానీ, రాజకీయ అస్తిరతకు కానీ భారత్‌లో చోటు లేదు, చేసుకోదు కూడా. దేశంలోని సమస్యలు ఎదుర్కొనే శక్తి భారత్‌కు ఉంది. బలమైన నాయకులు ఉన్నారు. ఎవరో అన్న దానిని పట్టించుకోకూడదు. నాయకునికి దేశ భవిష్యత్, ప్రజా సంక్షేమం, రక్షణ, అభివృద్ధి ముఖ్యం. ఆ దిశలోనే మన భారత ప్రధాని, తదితర మంత్రులు ఉన్నారు.

### మన ప్రజలు ఓటుతోనే బుద్ధి చెబుతారు

బలహీన నాయకులు, సమస్యలు పరిష్కరించలేని వ్యక్తులు ఉంటే మన ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారు. అయినా అటువంటి వారి పాలనలో ఎక్కువ రోజులు ప్రజలు మన లేరు. చట్ట సభలలో వివిధ పార్టీ నాయకులు లోపాలు ఎలుగెత్తి చూపుతారు. ముప్పేట దాడి ఎదుర్కొలేక నాయకుడు రాజీనామా చేస్తాడు. అతని స్థానంలో మరో నాయకుడు వస్తాడు. భారత్‌లో జరిగేది ఇదే. అంతేకానీ ప్రధాని నివాసంలోకి జొరబడే ప్రజలు ఇక్కడ లేరు. ఎందుకంటే మన రక్షణ వ్యవస్థ అంత బలమైనది. భారత్‌లోనూ, వివిధ రాష్ట్రాలలోనూ పటిష్టమైన నేతలు ఇప్పుడు అధికారంలో ఉన్నారు. నియంతలు, ప్రజాధనాన్ని దోచుకునే వాళ్లను ప్రజలు తిరస్కరిస్తారు. చిత్తుగా ఓడిస్తారు కూడా.

# అదానీ గ్రూపుతో సెబీ చీఫ్ కుమ్మక్కయ్యారా




### అక్రమ నిధుల మళ్లింపు కుంభకోణంతో..

18 నెలల క్రితం అదానీ గ్రూపు ఏకపక్ష సామ్రాజ్యాన్ని పునాదులతో కుదిపేసిన హిండెన్‌బర్గ్ కంపెనీ మరోసారి 'సమ్ థింగ్ బిగ్ న్యూస్ ఇండియా' అంటూ 'ఎక్స్' లో పేర్కొన్న గంటల వ్యవధిలోనే బాంబును పేల్చింది. అదానీ గ్రూప్ అక్రమంగా నిధులు మళ్లింపునకు ఉపయోగించిన విదేశీ ఫండ్లలో సెబీ చైర్ పర్సన్ 'మాధవి పురి బుచ్' తో పాటు ఆమె భర్త 'దవల్ బుచ్'కు రహస్య వాటాలు ఉన్నాయని అందుకే అదానీ వ్యాపార లొసుగులు, చట్ట వ్యతిరేక లావాదేవీలు వెలుగు చూడటం లేదని హిండెన్ బర్గ్ శనివారం తన వెబ్‌సైట్‌లో పోస్ట్ తీవ్రంగా ఆరోపించింది. విజిల్ బ్లోయర్' అందించిన పత్రాల ఆధారంగా సెబీ చీఫ్‌పై ఈ ఆరోపణలు గుప్పించింది. బుచ్ దంపతులు 'ఐపీఈ ప్లస్ ఫండ్ - 1'లో ఖాతాలను 2015 జూన్ 5న సింగపూర్‌లో తెరిచారని, ఈ 'ఆఫ్ షోర్ మారిషస్ ఫండ్'ను గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ 'ఇండియా ..ఇన్ఫోలైన్(ఐఐఎఫ్ఎల్)' ద్వారా అక్రమంగా తెరిచారని విజిల్ బ్లోయర్ పత్రాలను అనుసరించి తెలుస్తున్నదని హిండెన్ బర్గ్ పేర్కొంది. అయితే, మాధవి పురి బుచ్ సెబీలో చేరక ముందు జరిగిన విషయమిది. ఆమె 2017లో సెబీలో పర్మినెంట్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 2022 మార్చిలో సెబీ చైర్ పర్సన్‌గా బాధ్యతలు చేపట్టారు.

ఐఐఎఫ్ఎల్ ప్రిన్సిపల్ సంతకం చేసిన డెక్లరేషన్ ఆఫ్ ఫండ్స్ ప్రకారం.. విదేశీ ఫండ్లలో వీరి పెట్టుబడి జీతం ద్వారా సమకూరిందని పేర్కొనగా.. దంపతుల మొత్తం ఆస్తి కోటి డాలర్లు ( సుమారు 84 కోట్లు)గా ఉండవచ్చని అంచనా వేసింది. సెబీ చైర్ పర్సన్‌గా తన నియంత్రణ పరిధిలోకి వచ్చే వేలాది మ్యూచువల్ ఫండ్లు ఉండగా... తాను, తన భర్త మాత్రం అతి తక్కువ ఆస్తులతో కూడిన హై రిస్క్ ప్రాంతాల్లో ఏర్పాటైనా, అదానీ అక్రమ నిధుల మళ్లింపు కుంభకోణంతో సంబంధాలు ఉన్న మల్టీ లేయర్డ్ విదేశీ ఫండ్లలో పెట్టుబడి.. పెట్టారని కొన్ని పత్రాలు తెలుపుతున్నాయంది. ఈ షెల్ కంపెనీల ద్వారానే వినోద్ అదానీ నిధులను మళ్లించి అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల ధరలను కృత్రిమంగా పెంచేందుకు ఉపయోగించినట్లు హిండెన్ బర్గ్ గతంలోనే ఆరోపించింది. కాగా, హిండెన్‌బర్గ్ తాజాగా చేసిన ఆరోపణలపై సెబీ డైరెక్టర్ మాధవీ పురి బుచ్ ఆలస్యంగా స్పందించింది. తమకు అదానీ గ్రూప్ అక్రమాలతో సంబంధం లేదని తెలిపింది. అదానీ కూడా ఇదే విషయాన్ని బలపరిచాడు.

### చీఫ్‌పై విచారణ చేయరా

అదానీ అక్రమాలపై తమ నివేదిక విడుదల చేసి 18 నెలలు అవుతున్నప్పటికీ, అదానీ కంపెనీలకు ఇతర షెల్ కంపెనీలకు ఉన్న అక్రమ లావాదేవీలను అదానీ బహిర్గతం చేయలేదని.. మారిషస్, ఇతర విదేశీ షెల్ కంపెనీలపై చర్యలు చేపట్టేందుకు సెబీ ఎందుకు విచారణను జాప్యం చేస్తోంది? సెబీ ఈ విషయంలో ఏమాత్రం ఆసక్తి చూపకపోవడం విస్మయం కలిగించిందని హిండెన్ బర్గ్ తన బ్లాగ్‌లో అభిప్రాయపడింది. అదానీ 'ఆఫ్ షోర్ ఫండ్లకు' ఎవరు నిధులు సమకూర్చారనే విషయాన్ని సెబీ తన దర్యాప్తు పత్రాల్లో ఖాళీగా ఉంచిందన్న సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీని ఈ సందర్భంగా ప్రస్తావించింది. ఒకవేళ ఈ విదేశీ ఫండ్ హోల్డర్లను గుర్తించాలనుకుంటే సెబీ చైర్ పర్సన్ మీదనే విచారణ చేయాలి. కానీ తమ చీఫ్ గుట్టు విప్పే దర్యాప్తు జరిపేందుకు సెబీ ఇష్టపడకపోవడం తమకు ఆశ్చర్యం కలిగించలేదని హిండెన్ బర్గ్ పేర్కొంది. అదానీ గ్రూప్ చాలాకాలంగా అకౌంటింగ్ మోసాలకు పాల్పడుతూ ఉండడంతో పాటు అనుచిత పద్ధతుల్లో గ్రూపు కంపెనీల షేర్ల ధరలను కృత్రిమంగా పెంచుకుంటూ వస్తోందని 2023 జనవరి 24న విడుదల చేసిన నివేదికలో హిండెన్ బర్గ్ ఆరోపించిన విషయం తెలిసిందే. దాంతో అదానీ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడి పెట్టిన ఎల్ఐసీతో పాటు చిన్న మదుపరులు భారీగా నష్టపోయారు. హిండెన్ బర్గ్ నివేదికలో స్టాక్ మార్కెట్‌తో పాటు కార్పొరేట్ రంగం భారీ కుదుపునకు లోనైంది. ఈ విషయంలో దర్యాప్తు చేయాలని సెబీని ఆదేశించడంతో పాటు గత ఏడాది మార్చి 2న సుప్రీంకోర్టు ఓ నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేసింది.

### సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలని..

ఈ నేపథ్యంలో సెబీ చైర్ పర్సన్‌పై హిండెన్ బర్గ్ చేసిన ఆరోపణల నిగ్గు తేల్చేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)వేయాలని ప్రతి పక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అంతేకాక ఈ స్కాంను సుప్రీంకోర్టు స్వయంగా సుమోటోగా తీసుకోవాలని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ డిమాండ్ చేసింది. గతంలో అదానీ గ్రూప్ కంపెనీలపై హిండెన్ బర్గ్ నిర్దిష్ట ఆరోపణలు చేసినప్పుడు.. సుప్రీంకోర్టు స్వయంగా తన పర్యవేక్షణలో అదానీ గ్రూప్ కార్యకలాపాలపై నేరుగా విచారణ జరపకుండా "దొంగ చేతికి తాళాలు అప్పగించినట్లు" సెబీని విచారణ సంస్థగా దర్యాప్తు చేయమంది. ఇప్పుడు సాక్షాత్తు సెబీ చీఫ్ పైనే ఆరోపణలు వస్తున్న క్రమంలో ఈ మొత్తం వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు వేగంగా జరపాలని మిగతా విపక్షాలు కూడా ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. అలాగే ఆమె డైరెక్టర్ పదవి నుండి తప్పుకొని విచారణకు సహకరించాలని విపక్షాలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నాయి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com